తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం







బుధవారం డిసెంబర్ 24 2025 | సంపుటి :03 | సంచిక :173 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


## సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్

- యుద్ధానికి సిద్ధంగా ఉండాలి: స్వల్పకాలిక మరియు సుదీర్ఘ కాలం పాటు జరిగే యుద్ధాలకు భారత్ సిద్ధంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పిలుపునిచ్చారు.
- అణు ముప్పు: చైనా, పాకిస్థాన్ వంటి అణు సామర్థ్యం ఉన్న దేశాల నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి మనం ఎప్పుడూ సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.
- ఉగ్రవాదం - సరిహద్దు వివాదాలు: ఉగ్రవాదాన్ని అణిచివేయడంతో పాటు, సరిహద్దు వివాదాల కారణంగా వచ్చే భూతల ఘర్షణలను ఎదుర్కోవడానికి సైన్యం సన్నద్ధం కావాలని సూచించారు.



2లో

## పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..? రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధాని అభ్యర్థిగా ప్రియాంకా గాంధీని ఎన్నుకోవాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపై ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు. పార్టీ కార్యకర్తలంతా తమ సతీమణి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని..

పేజి 2లో ▶



## జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం: తితిదే ఛైర్మన్



- వైకుంఠద్వార దర్శన సమయం: తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల (జనవరి) 8 వరకు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.
- టోకెన్లు లేని వారికి అనుమతి: జనవరి 2వ తేదీ నుంచి టోకెన్లు లేని భక్తులను కూడా స్వామివారి దర్శనానికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.

పేజి 2లో ▶

తిరుమల: వైకుంఠద్వార దర్శన ఏర్పాట్ల కోసం రెండు నెలలుగా పనిచేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం సబ్‌కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్‌పై బీఆర్ నాయుడు స్పందించారు.

## మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి



భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

2లో..

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు




- అర్థరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు
- సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
- అందుకే సచివాలయానికి రావడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు.

పేజి 2లో ▶



## చెక్‌డ్యామ్‌లు కూలాయా.. కూల్చివేశారా ?

అంతుచిక్కని చెక్‌డ్యామ్‌ల విధ్వంసం

పరస్పర విమర్శలతో అసలు సమస్య పక్కకు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెంచడంతోపాటు రైతులకు సాగునీరు ఇచ్చేందుకు గతంలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో వందల కోట్లు ఖర్చుచేసి నిర్మించిన ఈ చెక్‌డ్యామ్స్ ద్వారా దాదాపు 10 వేల ఎకరాల్లో సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. కానీ ఇప్పుడు వాటి ఉనికే ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగిస్తోంది.

పేజి 2లో ▶

## అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ భయపడుతున్నారు:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## సంక్రాంతి స్పెషల్..

ఈ 16 రైళ్లు హైటెక్ సిటీలోనే ఎక్కొచ్చు!



2లో

## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం



2లో

## అతి వేగంగా గోడను ఢీకొన్న బైక్

ముగ్గురు యువకులు దుర్మరణం




అతివేగం ముగ్గురు యువకుల ప్రాణాలను తీసింది. బైక్ అదుపుతప్పి గోడను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని పోలమూరు గ్రామంలో జరిగింది. ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో పోలమూరులో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.
స్థానికుల సమాచారం మేరకు అర్ధరాత్రి 12 గంటల 30 నిముషాల సమయంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళుతుండగా బైక్ అతి వేగంతో వెళ్లి అదుపుతప్పింది. రోడ్డు ఖాళీగా ఉండటంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి షాప్ గోడను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలంలోనే ఇద్దరు యువకులు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులు కొల్లు సత్యనారాయణ (28), యేలేటి అంజిబాబు (25), యేలేటి రాజు (19) గా గుర్తించారు.

పేజి 2లో ▶

# కెసిఆర్ ధోరణి మార్చుకో

**తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు**
**అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు**
**ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి**

ఖమ్మం,డిసెంబర్23: తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల

హెచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# సంక్రాంతి స్పెషల్..

## ఈ 16 రైళ్లు హైటెక్ సిటీలోనే ఎక్కొచ్చు!

మొదటి పేజీ తరువాయి

సంక్రాంతికి ఊరెళ్తున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీని నియంత్రించేందుకు తాత్కాలిక స్టాపేజీని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా పలు ప్రాంతాల మధ్య సర్వీసులందించే 16 రైళ్లకు హైటెక్ సిటీ స్టేషన్ లో తాత్కాలిక స్టాపేజీ కల్పించింది. దీంతో జనవరి 7 నుంచి 20వ తేదీ వరకు హైటెక్‌సిటీ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రయాణికులు ఈ రైళ్లను హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లోనే ఎక్కొచ్చు. ఈ మేరకు ఆయా రైళ్ల నంబర్లు, గమ్య స్థానాలు, ఆ స్టేషన్‌కు రైలు చేరుకునే, బయల్దేరే సమయం వంటి వివరాలతో అధికారులు చార్ట్‌ను విడుదల చేశారు.

# అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ భయపడుతున్నారు:

మొదటి పేజీ తరువాయి

తల్లాడ: ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు.

# చెక్‌డ్యామ్‌లు కూలాయా.. కూల్చివేశారా ?

మొదటి పేజీ తరువాయి

చెక్ డ్యామ్స్ వరుసగా కూలిపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్‌లో గుంపుల-తనుగుల గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ రాత్రికి రాత్రే కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. తిరిగి రెండ్రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి శివార్లలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ రెండిటి ఆధారంగా వందల ఎకరాలు సాగవుతున్నాయి. ఉన్నట్టుండి రెండూ కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల రైతాంగానికి తీరని నష్టం జరుగుతోంది. ఆ నష్టం ఒక ఎత్తయితే? అసలు ఉన్నట్టుండి ఈ చెక్ డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోతున్నాయి? ప్రమాద వశాత్తు అలా జరుగుతోందా? లేక పనిగట్టుకుని ఎవరైనా కూల్చేస్తున్నారా అన్న ప్రశ్నలకు ప్రస్తుతానికి సమాధానం దొరకడం లేదు. నిజానికి వరుసగా కుప్పకూలే అవకాశం లేదు. దీంతో ఇప్పుడీ ఘటను రాజకీయంగా వేడి రాజేస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల పరస్పర విమర్శలు పెంచేస్తున్నాయి. చెక్ డ్యామ్‌లు కూలిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ నేతలు అక్కడకు వెళ్ళి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయించిన నాసిరకం పనులు, అనాలోచిత చర్యల వల్లే చెక్ డ్యామ్ కూలిందని ఆరోపించారు. దాంతో బీఆర్ఎస్ నేతలు క్షేత్రస్థాయికి వెళ్లి అధికార పార్టీపై ఎదురుదాడి మొదలు పెట్టారు. తనుగుల దగ్గర కూలిన చెక్ డ్యామ్ దగ్గరికి మాజీ మంత్రులు హరీష్, గంగుల వెళ్లి ఇసుక మాఫియా కోసమే బాంబులు పెట్టి పేల్చివేశారని ఆరోపించారు. అది కూలిపోయిందా పేల్చివేశారా అన్న చర్చలు, విచారణలు జరుగుతుండగానే అడవి సోమన్ పల్లి వద్ద ఉన్న చెక్ డ్యామ్ కొట్టుకుపోవడం ఇంకా సంచలనమైంది. అడవి సోమన్ పల్లి విచారణకు బీఆర్ఎస్ నిజ నిర్ధారణ బృందాన్ని పంపింది. నీటిపారుదల నిపుణులు, బీఅరెస్ నేతలతో కూడిన ఆ టీమ్ శనివారం అక్కడకు చేరుకుని చెక్ డ్యామ్ కూలిపోలేదని కూల్చివేశారని ప్రకటించింది. దానికి తోడు ఆదివారంనాడు మీడియాతో మాట్లాడిన కేసీఆర్ కూడా చెక్ డ్యామ్‌లను బాంబులు పెట్టి పేల్చివేస్తారా?? ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తారా..? మేం అధికారంలోకి రాగానే దోషులు పాతాళంలో ఉన్నా పట్టుకు వస్తామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు చెక్ డ్యామ్‌ల చుట్టూ ఏం జరుగుతోందన్న చర్చలు నడుస్తున్నాయి. లక్షలాది క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు కూడా చెక్కుచెదరకుండా ఉన్న చెక్ డ్యామ్స్ ఉన్నట్టుండి, అదీ కూడా ఎలాంటి వరదలు లేని టైంలో ఎలా కొట్టుకుపోతాయని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. ఇసుక మాఫియా కోసం అధికార పార్టీ నేతలే ఇలాంటి దుశ్చర్యలకు పాలడ్డారంటూ విమర్శలు మొదలుపెట్టారు. బాంబులు పెట్టి పేల్చారంటూ ప్రతిపక్ష నేతలు పదే పదే ప్రస్తావించడం అధికార పార్టీకి కాస్త ఇబ్బందిగానే మారింది. నాణ్యతాలోపం వల్లే కూలిందని తొలుత ప్రకటించిన కారణంగా ఇప్పుడు ఆత్మరక్షణలో పడ్డామన్న అభిప్రాయం పెరుగుతోంది. లోకల్ లీడర్స్ తొందరపాటు వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని హస్తం క్యాంపులో

చర్చలు సాగుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోయాయా.. లేక కూల్చివేశారా..? అనేది తేల్చాల్సింది ప్రభుత్వమే. ఇందుకు కారణమైన వారిని పట్టుకుని శిక్షించాల్సిదే.

# ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ**
**సిద్దార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్**

విజయవాడ,డిసెంబర్23

విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గ్దదె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# అతి వేగంగా గోడను ఢీకొన్న బైక్

మొదటి పేజీ తరువాయి

మృతదేహాలను పంచనామా నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పెనుమంట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. యువతకు శక్తివంతమైన బైకులు ఇచ్చేముందు తల్లిదండ్రులు మరింత జాగ్రత్తలు తీసుకొని సరైన పర్యవేక్షణ కల్పించాలని హితవు పలికారు.

# సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్

మొదటి పేజీ తరువాయి

అణు దేశాలైన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉన్న వేళ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తుచేసిన ఆయన.. స్వల్పకాలిక, సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధం ఉండాలని సూచించారు. ఈ మేరకు ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"మన ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారు. వాటి నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలి. ఇప్పటికే కొనసాగుతోన్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలి. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలి. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ పోరాట తీరును మారుస్తున్నాయి" అని అన్నారు.

# పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..? రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో ప్రియాంక ముందడుగు వేయాలని.. తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందన్నారు.

ఇటీవల కాంగ్రెస్ నేత ఇమ్రాన్ మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రియాంకా గాంధీ ని ప్రధాన మంత్రిగా ఎన్నుకుంటే ఆమె తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాగా మంచి ప్రజాదరణ సొంతం చేసుకుంటారని అన్నారు. శత్రు దేశాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు.రాహుల్ గాంధీ గురించి మీడియా ప్రశ్నించగా.. వారిరువురు కలిసి పని చేస్తారని చెప్పుకొచ్చారు.

# ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

అమరావతి: ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

"1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం" అని చంద్రబాబు వివరించారు.

# జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం: తితిదే ఛైర్మన్

మొదటి పేజీ తరువాయి

"టోకెన్లు లేకుంటే తిరుమలకు రానివ్వరంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నా. తిరుమలకు వచ్చే వారికి అనుమతి నిరాకరించే హక్కు ఎవరికీ లేదు. టోకెన్లు ఉన్న భక్తులనే దర్శనానికి అనుమతిస్తామని చెప్పాం. జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం. తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల 8 వరకు వైకుంఠద్వార దర్శనం" అని తితిదే ఛైర్మన్ వివరించారు.

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

# మానవ సంబంధాలకే మచ్చ ఈ ఉదంతం!...

- సొంత కన్న కొడుకు ని సుఫారీ ఇచ్చి చంపించిన తండ్రి.
- పోలీసుల విచారణ లో తేలిన అసలు నిజం!...చి చి... వీడు అసలు తండ్రి కాదు కసాయి
- ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన అంజయ్య
- కోడలితో అక్రమ సంబంధం పెట్టుకున్న అంజయ్య తండ్రి లచ్చయ్య
- తమ బంధానికి అడ్డుగా ఉన్నాడని సుపారీ గ్యాంగ్ తో అంజయ్యను హత్య చేయించిన వైనం
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్**

కామాతురాణాం నభయం నలజ్జ అన్నట్లుగా ఒక వ్యక్తి తన కోడలితో అక్రమ సంబంధం పెట్టుకోవడమే కాకుండా, అడ్డు వస్తున్నాడనే కారణంతో సొంత కొడుకునే హత్య చేయించిన ఘటన కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసింది. మానవ సంబంధాలకే మచ్చ తెచ్చే ఈ ఉదంతం ఎలా వెలుగులోకి వచ్చింది? హత్య కేసు మిస్టరీని ఎలా ఛేదించారు అనే విషయాలను కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ మీడియాకు తెలియజేశారు.

ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన అంజయ్య (36) 15 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించే అంజయ్య 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి 2019లో స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. అయితే, ఇంటికి తిరిగి వచ్చినప్పటి నుంచి తండ్రి లచ్చయ్యతో తన భార్య సాన్నిహిత్యంగా ఉండటం గమనించిన అంజయ్య ఇద్దరినీ మందలించాడు. అయినా వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఈ విషయాన్ని బంధువులకు కూడా చెప్పుకుని బాధను వ్యక్తం చేశాడు.

తమ అక్రమ సంబంధానికి కుమారుడు అడ్డు వస్తున్నాడని భావించిన లచ్చయ్య, కోడలితో కలిసి కుమారుడిని అడ్డు తొలగించుకోవాలని పథకం వేశారు. ఆ క్రమంలో మూడు నెలల క్రితం మంత్రగాడి వద్ద మందు పెట్టి చంపాలని అనుకున్నారు. అయితే దీనివల్ల అతను అస్వస్థతకు గురైతే సేవ చేయాల్సి వస్తుందని భావించి ఆ ఆలోచనను విరమించుకున్నారు.

నెల రోజుల క్రితం కొలిపాక రవిని లచ్చయ్య కలిసి కుమారుడిని హత్య చేయడానికి రూ.3 లక్షలకు కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా రూ.1.25 లక్షలు అడ్వాన్స్ చెల్లించాడు. అడ్వాన్స్ తీసుకున్న రవి తనకు తెలిసిన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహ్మద్ అబ్రార్‌తో కలిసి అంజయ్య హత్యకు పథకం వేశారు. ఈ పథకం అమలు చేసేందుకు ముందుగా వారు అంజయ్యతో రోజూ మద్యం సేవిస్తూ స్నేహం పెంచుకున్నారు. ఈనెల 2న అతడిని గ్రామ శివారులోని కాలువ వద్దకు తీసుకెళ్లి మద్యం తాగించి గొంతు నులిమి హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశారు.

ఆ తర్వాత అంజయ్య కనిపించడం లేదని భార్య, తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 5న కాలువలో అంజయ్య మృతదేహం లభ్యమైంది. ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు నమ్మించేందుకు ప్రయత్నించినా, సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టిన పోలీసులు ఇది హత్యగా అనుమానించి దర్యాప్తు చేశారు. హత్య చేసిన వారు సుపారీ డబ్బుల కోసం లచ్చయ్య ఇంటికి రాగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయగా, నిందితులు నేరాన్ని అంగీకరించారు. దీంతో లచ్చయ్య, అతని కోడలితో పాటు కోటేశ్వర్, అబ్రార్, రవిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

## ముబారక్పూర్ గ్రామ ఉపసర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వడ్ల పార్వతమ్మ రాములు





**తెలుగు వెలుగు 23 డిసెంబర్**

ముబారక్పూర్ గ్రామ ఉపసర్పంచ్‌గా వడ్ల పార్వతమ్మరాములు ప్రమాణ స్వీకారం ఈరోజు అనగా 22 డిసెంబర్ 2025, సోమవారం నాడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన సోదరుడు, రాష్ట్ర బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం అధ్యక్షులు గౌరవ శ్రీ వడ్ల కృష్ణ హాజరై హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ వడ్ల కృష్ణ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో లభించిన ఈ కీలక బాధ్యతను వడ్ల పార్వతమ్మ రాములు అంకితభావంతో, నిబద్ధతతో నిర్వహించి ముబారక్పూర్ గ్రామాన్ని నవాబ్‌పేట్ మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పరిశుభ్రత, విద్యా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలలో ఉపసర్పంచ్ గారి పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

అలాగే ప్రజల భాగస్వామ్యం మరియు సహకారంతోనే గ్రామానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి వర్గానికి న్యాయం జరిగే విధంగా పారదర్శక పాలన సాగించాలని సూచిస్తూ, ఉపసర్పంచ్‌గా వడ్ల పార్వతమ్మరాములు బాధ్యతలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం









- **శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కల సాకారం**
- **టీయూడబ్ల్యూజే నాయకులు**
- **చందానగర్ లో ఘనంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

దశాబ్దాలుగా శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కల సకారం వైపు అడుగులు పడుతున్నాయని టియుడబ్ల్యూజే నాయకులు తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సగరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అండదండలతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో చందానగర్ లో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం 1 ఎకరా స్థలాన్ని కేటాయించిందని అన్నారు. సదరు స్థలంలో జర్నలిస్టులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టియుడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా ఈ స్థలం పక్కనే ఉన్న మరో ఎకరా స్థలం మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన ఘనత తమదని.. ఎక్కడా లేని విధంగా అక్రిడేషన్ కార్డులను పెంచి వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కాలపరిమితి ముగిసి 20 నెలలు గడుస్తున్నా రెన్యువల్ చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం టి పి సి సి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్





ఆరోగ్యవంతమైన జీవితం గడుపుదాం పార్కుల అభివృద్ధే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని ముఖ్య లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో సుమారు రూ.3 కోట్లతో నూతనంగా అభివృద్ధి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పార్కును స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ప్రతి కాలనీలో పచ్చదనంతో నిండిన, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన పార్కుల అభివృద్ధి ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, సయ్యద్ గౌస్, అశోక్, రత్నాచారి, వాసు, శ్రీనివాస్ తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొనరు

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



**తెలుగు వెలుగు హైదరాబాద్, డిసెంబర్ 23:**

హైదరాబాద్ రాయల్ లయన్స్ క్లబ్, కేఐఎంఎస్ మరియు సన్‌షైన్ హాస్పిటల్స్, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ (హైదరాబాద్ బ్రాంచ్), మరియు సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ఎస్‌కె సమాజ్) సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్, పురానాపూల్, ధూల్‌పేట్, రహీంపురా లోని ఎస్ఎస్‌కె సమాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ శిబిరం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరిగింది. 350 మందికి పైగా రోగులు ఉచిత వైద్య సేవలను పొందారు. డాక్టర్ ధ్రువ, డాక్టర్ ఉదయ్ చవాన్, డాక్టర్ కొండ శ్రీనివాస్ రావు, డాక్టర్ సీతారాం మహాపాత్ర, డాక్టర్ తార, డాక్టర్ ప్రణయ్, మరియు డాక్టర్ సి. సాయి ప్రసన్నతో సహ ప్రముఖ వైద్యుల బృందం, అంకితభావం గల పారామెడికల్ సిబ్బందితో కలిసి సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. ఉచిత వైద్య సేవల్లో సాధారణ ఆరోగ్య పరీక్షలు, కార్డియాలజీ కన్సల్టేషన్లు, కంటి పరీక్షలు, జీఆర్‌బిఎస్ షుగర్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, ఈసిజి, 2డి ఎకో, బిఎమ్‌డి పరీక్షలు, దంత పరీక్షలు, మరియు చర్మ మరియు సౌందర్య పరీక్షలు ఉన్నాయి. వైద్యులు పరీక్ష నివేదికలను సమీక్షించి, వైద్య సలహాలు ఇచ్చి, రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించబడింది, దీనిలో 16 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ లోధ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మంగళ్‌హాట్ కార్పొరేటర్ శ్రీమతి శశికళ కృష్ణ, మాజీ కార్పొరేటర్ శ్రీమతి పరమేశ్వరి సింగ్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సుదర్శన్ రెడ్డి, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ మహేష్ కుమార్ గౌడ్, ఎస్ఎస్‌కె సమాజ్ కు చెందిన నాగరి లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే సందర్భంగా, ఎస్ఎస్‌కె సమాజ్ భవన్, సిబిబి క్వార్టర్స్, రహీంపురా, పురానాపూల్‌లో ఎస్ఎస్‌కె సమాజ్ మెడికల్ కేర్ సెంటర్ మరియు ఫిజియోథెరపీ సేవా కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎస్ఎస్‌కే సమాజ్ నవయువక్ సంఘ్ కార్యాలయ ప్రారంభోత్సవం కార్యవర్గ సభ్యులు మరియు చురుకైన యువ సభ్యుల సమక్షంలో జరిగింది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్‌లో 25 సంవత్సరాల అంకితభావంతో కూడిన సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా లయన్ నాగరి లక్ష్మీనారాయణ మరియు లయన్ నాగరి కల్పనలను సన్మానించడానికి ఒక ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఎమ్మెల్యే రాజా సింగ్ లోధ్, లయన్ వైలా శ్రీనివాస్ రావు (జోన్ చైర్‌పర్సన్), లయన్ అకుల రవీందర్ రావు (అధ్యక్షుడు), మరియు లయన్ ప్రమోద్ గోపిశెట్టి (ఉపాధ్యక్షుడు) వారిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్‌కే సమాజ్, లోధా సమాజ్, రాజ్‌పుత్ సమాజ్, మున్నూరుకాపు సమాజ్ సీనియర్ సభ్యులు, వైద్య సంఘ సభ్యులు మరియు స్థానిక సమాజ పెద్దలు, మహిళలు, యువత మరియు పిల్లలతో పాటు హాజరయ్యారు, ఇది బలమైన సమాజ భాగస్వామ్యం మరియు మద్దతును ప్రతిబింబించింది.

## మై ఓం సాయి ఫోటోగ్రఫీకి 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం'




**తెలుగు వెలుగు హైదరాబాద్, డిసెంబర్ 23:**

కలాలీ జైస్వాల్ సభ వార్షిక సమ్మేళనం -2025 వేడుకలు బాగ్ లింగంపల్లిలోని టీఎస్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థకు 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం' అందించారు. ఫోటోగ్రఫీ సంస్థ శ్రేష్టతను సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ చంద్రముఖి సునేహ్రా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ పురస్కారాలను ప్రధానం చేశారు. మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థ తరపున శ్రీమతి రాయ్ దుర్గేష్ నందిని జైస్వాల్, కుమారి రాయ్ రిద్ధి జైస్వాల్ అవార్డును స్వీకరించారు.

## గెలిచిన సర్పంచులు అదృష్ట వంతులు బి రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనా నడుస్తుంది

- బి ప్రజారంజక పథకాలు అమలు పరుస్తున్నాము
- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్






**తెలుగు వెలుగు వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ : 23.**

గెలిచిన సర్పంచులు అందరు అదృష్టవంతులని తెలంగాణ నందు రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ రాజ్యం లో ప్రజారంజక పథకాలు అమలవుతున్నందున, అందరికి మంచి పేరు ప్రతిష్టలు పెరుగు తాయని అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పలువురు గెలిచిన సర్పంచులు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులను సన్మానించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి, పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత సర్పంచ్ లపై ఉంటుందని, ఇప్పుడు గెలిచిన సర్పంచ్ లు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతూ ప్రజారంజక పరిపాలన జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న సర్పంచ్ ల ద్వారా అమలవుతాయి, కాబట్టి మీకు మంచి పేరు వస్తుందని, వికారాబాద్ నియోజకవర్గంలో 137 గ్రామ పంచాయితీలలో ఎన్నికలు జరిగితే, 105 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో తొమ్మిది మంది కాంగ్రెస్ పార్టీ రెబల్స్ కూడా సర్పంచ్ లుగా గెలిచారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ లుగా విజయం సాదించారంటే దానికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా ప్రజలకు మాపై ఉన్న నమ్మకం, విశ్వాసం ఉన్నదని చెప్పుకొచ్చారు.

గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులకు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతూ కూడా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ కరంటు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, నూతన ఉద్యోగాలు భర్తీ చేయడం, ఇందిరమ్మ ఇళ్ళు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం సహాయం, మహిళలకు ఆర్థిక భరోసా, కొత్త పెన్షన్ల మంజూరుతో పాటు ఇచ్చిన ఇతర హామీలను కూడా అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల కొత్త, పాత సర్పంచులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విజయవంతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం

**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 23:**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో విజయవంతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు పండిత్ సంజయ్ సింగ్ బృందం అద్భుతంగా సంగీత నాధ ధ్యానం నిర్వహించారు. ఈ సంగీత నాద ధ్యానంలో పెద్ద ఎత్తున పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పాల్గొని మూడు గంటల పాటు ఎంతో శ్రద్దగా ధ్యానం చేసి ఆనందంతో నృత్యం చేసారు. ఈ కార్యక్రమంలో సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు కూడా పాల్గొని ధ్యానులతో కలిసి డ్యాన్స్ చేసి సందడి చేసారు.

పీఎస్ఎస్ఎం ఏవీలు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా దామరకుప్పం గ్రామంలో గల శ్రీ గోవింద పిరమిడ్ వ్యాలీ ధ్యాన బృందావనం ఏవీ ని ప్రదర్శించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు పిరమిడ్ స్థాపన, పిరమిడ్ లో చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తులో తాము చేయబోయే ధ్యాన ప్రచారం గురించి తెలియజేసారు. అనంతరం పిరమిడ్ ఆఫ్ ఇండియా ఏవీని ప్రదర్శించగా పార్టీ కమిటీసభ్యులు పిరమిడ్ పార్టీ గురించి వివరించారు. పిరమిడ్ పార్టీ విస్తరణకు చేసిన కృషిని, పిరమిడ్ పార్టీ లక్ష్యాల గురించి తెలియజేసారు. అనంతరం అక్షయ పాత్ర అన్నదానం ట్రస్ట్ ఏవీ, అలాగే పిరమిడ్ స్పిరిచ్యువల్ సైన్స్ అకాడమీ ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే శ్రీనవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు, ఈ పిరమిడ్ ను ఎప్పుడు స్థాపించింది, ధ్యాన ప్రచారానికి తాము చేస్తున్న కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేయబోయే పనుల గురించి తెలియజేసారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ జీవిత చరిత్రపై రూపొందించిన పత్రీజీ ఫిలిమ్ ట్రైలర్ ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. ఈ ట్రైలర్ లో బ్రహ్మర్షి పత్రీజీ విజువల్స్ చూసి ధ్యానులు మధురానుభూతులకు లోనవుతున్నారు. ట్రైలర్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ ఫిలిమ్ కు పిరమిడ్ మాస్టర్ వెంకట్ దర్శకత్వం వహించారు.






తాను పొందిన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరికీ పంచాలని జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి బ్రహ్మర్షి పత్రీజీ అని కొనియాడారు. మాజీ సీబీఐ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్. ధ్యానాన్ని అందరికీ అతి సులువైన మార్గంలో అందించారన్నారు. తన చివరి శ్వాస వరకు ధ్యాన జగత్ కోసం కృషి చేసారని ప్రశంసించారు. బ్రహ్మర్షి పత్రీజీ అందరినీ ఎంతగానో ప్రేమించేవారని, స్వయంగా వంట చేసి అందరికీ వడ్డించేవారని అలాంటి గురువును ఎనాడైనా చూసామా అని ప్రశ్నించారు. మహేశ్వర మహాపిరమిడ్ ను అద్భుతంగా తీర్చిదిద్దారని, రాబోవు రోజులో ఈ పిరమిడ్ టూరిజం స్పాట్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి పిరమిడ్ మాస్టర్ బాగా కష్టపడి మొత్తం మానవాళికి ధ్యానాన్ని అందించాలని సూచించారు. ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమంలో ధ్యానం, జ్ఞానానికి సంబంధించిన పలు అంశాలపై చక్కటి చర్చ జరుగుతోంది. పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు కిశోర్, 108 శ్రీనివాసరావు, పిరమిడ్ చారీ, సురేష్, పిరమిడ్ విజయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము ఎప్పుడు ధ్యాన మార్గంలోకి వచ్చింది. ఎన్ని పిరమిడ్ లను నిర్మించింది. ఎందుకు పిరమిడ్ లు మూడింతలు శక్తివంతం అనే దానిపై చక్కగా వివరించారు. పిరమిడ్ అనే పదం ఎంతో ఎనర్జీతో కూడకున్నదని తెలిపారు. పిరమిడ్ అనేది ప్రపంచంలో సెంటర్ పాయింట్ లో ఉంటుందని, మూడింతల శక్తివంతమైనవని, ఇది సైన్స్ పరంగా కూడా రుజువైందని తెలియజేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ అందిస్తున్న సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో మూడో రోజు పరిణిత పత్రి అహింసా అనే అంశం గురించి చక్కగా వివరించారు. హింసించబడ్డ ఏది కూడా తినకూడదని సూచించారు. సాత్విక ఆహారమే తిసుకోవాలన్నారు. అహింసా అనేది ఆహారంలోనే కాకుండా మన అలోచనలు, మాటల్లో కూడా ఉండాలని తెలిపారు. ఎవరినీ కూడా దూషించకూడదని, విమర్శలు చేయకూడదన్నారు.మనసా, వాచా, కర్మణా అహింసా పాటించాలని స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరూ అహింసా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# మహాబ్రహ్మా నరసింహ్మా... స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ భాద్యతలు స్వీకరణ

**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్-23**



వికారాబాద్ జిల్లా కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ బెంచికి మహాబ్రహ్మా నరసింహ్మా మంగళవారం భాద్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు సికింద్రాబాద్ కోర్టు నందు న్యాయవాది గా ఫ్యామిలీ కౌన్సిలర్ గత 20 సంవత్సరాలు సేవలు అందించారు. ప్రజా సమస్యలపై కుటుంబ తగాదాల సమస్యలపై అపార అనుభవం, అవగాహన కలిగి ఉన్న ఆయనను న్యాయమూర్తి హెూదా వరించిందని,మహాబ్రహ్మా నరసింహ్మా ప్రజలకు, వాహన దారులకు సూచనలు చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని, ప్రాణాలు బలి తీసుకోవద్దని, కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని, పోలీసుల సలహాలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఆయన తెలిపారు.

# జిల్లా పరిషత్ పాఠశాల నాలుగు ఎకరాల స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడండి...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కుకట్పల్లి మండల రెవెన్యూ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో సర్వేనెంబర్ 336 లో ఎల్లమ్మ బండ జడ్పిహెచ్ఎస్ పాఠశాల నిర్మాణం కోసం గతంలో కేటాయించిన నాలుగు ఎకరాల 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారునుండి కాపాడాలని కోరుతూ బిజెపి నాయకులు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారు ల నుండి కాపాడాలని గత నెల 22న స్థానిక మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇచ్చి నెల రోజులు గడిచిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎంపీ ద ృష్టికి తీసుకువచ్చారు. అనంతరం
విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వ పాఠశాల స్థలం అక్రమనకు గురికాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు రామరాజు, రామిరెడ్డి, దానబోయిన నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శిల్ప రామంలో ఆకట్టుకుంటున్న క్రాఫ్ట్ మేళ







- అలరించిన సాంస్కృతిక నృత్యాలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి లింగంపల్లి**
శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ లోని చేనేత చీరలు ప్రత్యేకంగా మహిళలను ఆకట్టుకుంటున్నవి. పటోళ్లచీరలు, అజరాక్ అద్దకం చీరలు, పెన్ కలంకారీ చీరలు, కాశ్మీరీ చీరలు, బెంగాలీ కాటన్ , బందీని చీరలు, పోచంపల్లి, కోటం, బనారస్, చికెంకారి, జాంధానీ కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ మహిళలను ఆకట్టుకుంటున్నవి. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గుజరాత్ నుండి విచ్చేసిన సిద్ధి దమల్ జానపద నృత్యం శ్రీ హనీఫ్ ముబ్బబుల్ మీయవ అలరించింది. శ్రీమతి పద్మ కళ్యాణ్ ఆధ్వర్యం లో



శంభు కింకిణి డాన్స్ ఫెస్టివల్ రెండవ రోజు అస్సాం నుండి విచ్చేసిన డాక్టర్ మోనిష దేవి గోస్వామి గారు తన శిష్య బృందం చే సత్రియా నృత్య ప్రదర్శన అలరించింది.



శ్రీమతి దీప నారాయణన్ శశిధరన్ బృందం ఆధ్యాత్మ రామాయణ కీర్తన నృత్య రూపకాన్ని ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి పద్మ కళ్యాణ్ గారు కళాకారులను సత్కరించారు.

# భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా వీరమల్ల కేశవరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా కూకట్పల్లికి చెందిన న్యాయవాది వీరమల్ల కేశవరావు నియమితులయ్యారు. ఈ సందరేగా కేశవరావు మాట్లాడుతూ తనను నియమించినందుకు మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్ కేంద్ర ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు, సీనియర్ న్యాయవాదులకు,ప్రతి ఒక్కరికి పేరు పేరున క ృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వీరమల్ల కేశవరావు తెలియజేశారు.

# ధ్యాన సంపధ కలిగినవ్యక్తులు భగవత్ స్వరూపాలు

- శ్వాసపై ఏకాగ్రత సాధిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి
- పద్మశ్రీ.డాక్టర్. కార్తికేయన్

**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23**
నిత్యం ధ్యాన సంపద కలిగిన వ్యక్తి భగవత్ స్వరూపులుగా పేరు గడించి ప్రపంచ లోక కళ్యాణానికి కారకులవుతారని పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నాగ్సాన్ పల్లి శివారులో గల క్వాంటమ్ లైఫ్ యూనివర్సిటీని ఆయన సందర్శించారు. ఈ సందరేగా ఆయన యూనివర్ సిటీలోని ధ్యాన కేంద్రం, ఇతర వసతులు, అక్కడ ఉన్న భౌగోలిక స్వరూపం, ఆహ్లదకరమైన వాతావరణ పరిస్థితులు క్షుణ?ంగా పరీక్షించారు. అనంతరం మాట్లాడుతూ... సత్య యుగం, త్రేతాయుగం, ద్వాపారం, కలియుగంలో కూడాను... నిత్యం ధ్యానం శ్వాసపై ధ్యాస పెట్టిన వ్యక్తులు అందరూ మహా పురుషులుగా, యుగకర్తలుగా భగవత్ స్వరూపులుగా నామకరణం పొందారని, ధ్యాన సంపద కలిగిన వ్యక్తిని అన్ని సంపదలు వచ్చి చేరుతాయని అన్నారు. సనాతన ధర్మంలో దేవతలుగా మనం ఆరాధించే విషు?మూర్తి, ఈశ్వరుడు, ఆంజనేయస్వామి, గణపతి, తోపాటు మునీశ్వరులందరూ ధ్యానముద్రలో మౌనంగా ఉండి, లోక కళ్యాణానికి తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు. నిత్యం ధ్యానంలో ఉండే వ్యక్తి ఏ పనిని చేపట్టిన నిబద్ధతతో అన్ని విజయాలు చేరుకుంటారని, వ్యక్తిగత స్వార్థం వదిలిన వ్యక్తులందరూ మహానుభావులు అవుతారని, దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి మహా పురుషులేనని అన్నారు. సమాజ హితం కోసం చక్కటి ఆధ్యాత్మిక శాస్త్రవేత్తల యూనివర్సిటీ నీ నిర్మించాలనే వారి



సంకల్పాన్ని మనసారా అభినందించారు. వారికి అన్ని విధాలుగా సహకరించడానికి తాను ఎప్పుడూ ముందుటాను అన్నారు. ఈ అదుతేమైన యూనివర్శిటీ నిర్మాణం కోసం అందరూ సహకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.
ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారికి సపోర్ట్ చేయాలని సూచించారు
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దర్యాప్తు బ ృందానికి నాయకత్వం వహించిన ఆయన పద్మశ్రీ డాక్టర్ డి. ఆర్. కార్తికేయన్ క్వాంటమ్ లైఫ్ యూనివర్సిటీ సందర్శించారు: ప్రతిష్టాత్మక సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్, జాతీయ మానవ హక్కుల కమిషన్ డైరెక్టర్ జనరల్ గా పారా మిలిటరీ దళమైన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ వంటి సవాలుతో కూడిన పదవులను ఆయన నిర్వహించారు. ఆయన కరా?టక రాష్ట్ర నిఘా %ఙ% భద్రతా విభాగానికి చీఫ్‌గా కూడా పనిచేశారు. ఈ రోజు కోటిపల్లి మండలం నాగ్సాన్ పల్లి క్వాంటమ్ లైఫ్ యూనివర్సిటీకి విచ్చేసి డాక్టర్ న్యూటన్ కొండవీటి, డాక్టర్.



లక్ష్మీ న్యూటన్ లతో ఎన్నో సంవత్సరాలు గా ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో బుద్ధ సిఇఓ పౌండేషన్ వ్యవస్థాపకులు పులమరశెట్టి, చంద్రశేఖర్, వాణి దంపతులు, థాయిలాండ్ నుండి విచ్చేసిన క్వాంటుమ్ సైంటిస్ట్ దంపతులు,
మేనేజింగ్ ట్రస్టీ పొట్లూరి. రాజశేఖర్, ఫౌండర్ ట్రస్టీ పొట్లూరి. శ్రీదేవి లు పాల్గొన్నారు. ధ్యానం, అహింస, ఆధ్యాత్మిక శాస్త్రం, ఆవశ్యకత గురించి, రోజూ వారి జీవన విధానంలో వాటిని అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యం, ఆనందం, ఆదర్శమవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అని క్వాంటామ్ వ్యవస్థాపకులు తెలియజేశారు. ఈ సందరేగా పద్మశ్రీ డాక్టర్. డి. ఆర్. కార్తికేయన్ క్వాంటమ్ లైఫ్ యూనివర్సిటీ గోశాల సందర్శించి, తాను దేశమంతటా పర్యటించానని, ఇక్కడ ఉన్న గోమాతల వసతి సదుపాయాలకు ఎక్కడ చూడలేదని వాటిని చాలా ప్రేమగా అదుతేమైన సదుపాయాలతో చూసుకుంటున్న టీమ్ ను ప్రశంసించారు. పిరమిడ్ లో ధ్యానం చేసి మధ్యాహ్నం హైదరాబాద్ వెళ్ళారని ప్రజా సంబంధాల అధికారి, సంఘ మైత్రేయులు పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ నేత జున్ను సాయి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**







కూకట్ పల్లి నియోజకవర్గం బి ఆర్ యస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందరేగా కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావని కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సీనియర్ యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి, నియోజకవర్గ యస్ సి సెల్ అధ్యక్షుడు బొట్టు విషు?, కె పి హెచ్ బి డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్, సతీష్ గుప్తా, సముద్రాల శ్రీకాంత్, పవన్, సందీప్ వర్మ, సత్యనారాయణ రెడ్డి, రవి వర్మ, విశ్వనాథ్, క ృష?, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ నారాయణ ఈ టెక్నో స్కూల్ లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానందు నగర్ కాలనీలో గల నారాయణ ఈ టెక్నో పాఠశాలలో రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై రైతుల సేవలను కొనియాడారు. రైతు దేశానికి వెన్నెముక లాంటివాడని రైతు లేని దేశానికి మునుగడ లేదని వారి కష్టానికి ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సల్మా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వేతా మాట్లాడుతూ విద్యార్థుల్లో రైతులపై గౌరవ భావన పెంపొందించడమే ఈ వేడుక లక్ష్యమని తెలిపారు. ఉప ప్రధానోపాధ్యాయురాలు కవిత ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు రైతు వేషధారణలో న ృత్యాలు, పాటలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో రైతుల రైతుల పట్ల అవగాహన వారి పట్ల మరింత గౌరవం పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# గొర్రెల ఆరోగ్యానికి - నట్టల నివారణ మందు పంపిణీ

**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు**

గొర్రెల ఆరోగ్యానికి నట్టల నివారణ మందు పంపిణీ

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా, గ్రామ సర్పంచ్ ద్యావన పెల్లి రామకృష్ణ, ఉపసర్పంచ్ శ్రీమతి వనపర్తి సౌమ్యల ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ ఆనంద్ మంగళవారం గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఇటీవల గొర్రెల్లో నట్టల సమస్య పెరగడంతో, పశుపోషకులకు నష్టం కలగకుండా ఈ కార్యక్రమం చేపట్టారు. సరైన మోతాదులో మందు వాడితే గొర్రెల ఆరోగ్యం మెరుగుపడి, వ్యాధులు దూరమవుతాయని డాక్టర్ ఆనంద్ తెలిపారు. గ్రామ పంచాయతీ గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్

## కృష్ణవేణి పాఠశాలలో రైతు దినోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23:**



గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి పాఠశాలలో మంగళవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు రైతుల వేషధారణలో పాల్గొని రైతుల జీవితం, వారి కష్టాలు, వ్యవసాయం ప్రాముఖ్యతను అందరికీ వివరించారు. ఈ సందర్భంగా ప్రసంగాలు, కవితలు, నాటికల ద్వారా రైతుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు దేశానికి అన్నదాతలని, వారి శ్రమను గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఆహారాన్ని వృథా చేయకుండా రైతుల కృషిని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రైతుల పట్ల గౌరవ భావన, వ్యవసాయంపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## కోరా పాటశాలలో ఘనంగా గ్రీన్ డే వేడుకలు



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 23**

కోరా హైస్కూల్ లో ఘనంగా గ్రీన్ డే సంబరాలు అంబరాన్నంటాయి. పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి అమ్మవారిని పూజించి జ్యోతిప్రజ్వలన చేసి శాకంభరి రూపంలో అమ్మవారిని అలంకరించారు .విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆకుపచ్చ రంగు కురగాయల, పండ్ల వేషధారణలో అలరించి వాటి ప్రాముఖ్యతని తేలియచేసారు. ప్రీప్రైమరీ విద్యార్థిని విద్యార్థులు ర్యాంప్వాక్ , వివిధ నృత్యాలతో చూడ ముచ్చటగా తల్లితండ్రులని ఆకట్టుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు నృత్యాలతో చిన్నరులతో కలిసి కోలాహలంగా పాటశాల వాతవరణాన్ని మార్చారు. డైరెక్టర్లు హరికృష్ణ,సంతోష్ రెడ్డి ఆకుపచ్చ రంగుతో చిన్నారులు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నారని పచ్చధనం పరిశుభ్రత ప్రగతికీ ధోహధ పడుతుంధనీ పేర్కొన్నారు . ఉపాధ్యాయులకి బహుమతి ప్రధానం చెసారు.ఈ సందర్భ%శీ%గా ప్రతి ఒక్క తల్లి తండ్రులకి దన్యవాదాలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన బద్ది పోచమ్మ ఆలయం

**- బోనాలతో బారులు తీరిన భక్తులు**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సూపరిండెంట్ గుట్ట రాజు, ఇన్స్పెక్టర్లు రాజేశ్వరరావు,శ్యామ్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 21 వర్ధంతి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 23**



మంథనిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 21 వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపు కోవడం జరిగింది.మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారి ఆదేశాల మేరకు.మంథని మండల అధ్యక్షుడు ఏ గోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 21వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపు కోవడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జమ్మికుంట పత్తి మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజుల సెలవులు

**- 25 నుంచి 28 వరకు మార్కెట్ బంద్ - 29న పునఃప్రారంభం**
**- రైతులు గమనించాలని ఛైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం విజ్ఞప్తి**

**1 ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 23**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు వరుసగా నాలుగు (04) రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ ఛైర్‌పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న-సదానందం గారు తెలిపారు. క్రిస్టమస్ పండుగ, బాక్సింగ్ డే ప్రభుత్వ సెలవులు, వారాంతపు సెలవులు కలసి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు.

ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, రైతులు, వ్యాపారులు, హమాలీలు, మార్కెట్ సిబ్బంది అందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. సెలవుల కారణంగా మార్కెట్ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయబడతాయని, కొనుగోలు-అమ్మకాలు జరగవని స్పష్టం చేశారు.

సెలవుల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:



తేది: 25.12.2025 (గురువారం) - క్రిస్టమస్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు

తేది: 26.12.2025 (శుక్రవారం) - బాక్సింగ్ డే సందర్భంగా ప్రభుత్వ సెలవు

తేది: 27.12.2025 (శనివారం) - వారాంతపు మార్కెట్ యార్డు సెలవు

తేది: 28.12.2025 (ఆదివారం) - సాధారణ వారపు సెలవు

ఈ నాలుగు రోజుల పాటు అనగా గురువారం నుంచి ఆదివారం వరకు జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డు పూర్తిగా బంద్ గా ఉండనుందని ఆమె వెల్లడించారు.

29వ తేదీన మార్కెట్ పునఃప్రారంభం



సెలవులు ముగిసిన అనంతరం తేది: 29.12.2025 (సోమవారం) రోజున జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డు సాధారణ కార్యకలాపాలతో పునఃప్రారంభమవుతుందని ఛైర్‌పర్సన్ తెలిపారు. ఆ రోజు నుంచి రైతుల వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, వేలం ప్రక్రియలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు.

రైతులకు ముఖ్య సూచన

ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం మాట్లాడుతూ,

"రైతు సోదరులు సెలవుల రోజులలో తమ పత్తి మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తరలించవద్దని, అనవసర రవాణా ఖర్చులు, అసౌకర్యాలు ఎదురుకాకుండా ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని"

ఆమె విజ్ఞప్తి చేశారు.

మార్కెట్ సెలవుల సమాచారం రైతులందరికీ చేరేలా అధికారులు, సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కూడా తెలిపారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్టడీ ప్రాజెక్టు

**- శ్రామికుల సామాజిక-ఆర్థిక పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 23**

జమ్మికుంట పట్టణంలో ఉన్న కాటన్ పరిశ్రమలలో పనిచేస్తున్న శ్రామికుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత స్థాయి స్టడీ ప్రాజెక్టును నిర్వహించారు. పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికుల జీవన ప్రమాణాలు, వేతనాలు, వసతులు, ఆరోగ్య పరిస్థితులు వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

ఈ స్టడీ ప్రాజెక్టులో భాగంగా కళాశాల విద్యార్థులు నేరుగా కాటన్ పరిశ్రమలను సందర్శించి శ్రామికులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు. శ్రామికుల విద్యా స్థాయి, నివాస వసతి పరిస్థితులు, ఆరోగ్య స్థితిగతులు, వృత్తిపరమైన అనారోగ్య సమస్యలు, ఆరోగ్య బీమా లభ్యత, నెలవారీ ఆదాయం, కుటుంబ వ్యయాలు,



పొదుపు అలవాట్లు, అలాగే పరిశ్రమల యాజమాన్యాలు కల్పిస్తున్న కార్మిక వసతులు, భద్రతా చర్యలు వంటి అంశాలపై సమగ్రంగా సమాచారాన్ని సేకరించారు.

కాటన్ పరిశ్రమలలో పనిచేసే శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సంబంధించి భవిష్యత్తులో విధాన పరమైన సూచనలు ఇవ్వడమే ఈ అధ్యయనం ఉద్దేశమని అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు తెలిపారు. ముఖ్యంగా శ్రామికుల ఆరోగ్య సమస్యలు, వృత్తి సంబంధిత అనారోగ్యాలు, తక్కువ వేతనాలు, సామాజిక భద్రత లోపం వంటి అంశాలు ఈ అధ్యయనంలో ప్రధానంగా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ స్టడీ ప్రాజెక్టులో కావేరి, రాహుల్, శశాంక్, స్ఫూర్తి, వైష్ణవి, ఆఫ్రిద్ తదితర విద్యార్థులు చురుకుగా పాల్గొని సమాచార సేకరణ, డేటా విశ్లేషణలో కీలక పాత్ర పోషించారు. ఈ ప్రాజెక్టుకు అర్థశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ రాజేంద్రం ప్రాజెక్టు సూపర్వైజర్‌గా వ్యవహరించారు.

విద్యార్థులు క్షేత్రస్థాయి అధ్యయనాల ద్వారా సమాజంలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరమని, ఇటువంటి స్టడీ ప్రాజెక్టులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని కళాశాల అధ్యాపక వర్గం అభిప్రాయపడింది. ఈ అధ్యయన నివేదిక భవిష్యత్తులో శ్రామికుల సంక్షేమానికి సంబంధించిన పరిశోధనలు, విధాన నిర్ణయాలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆది శ్రీనివాస్ అభివృద్ధిపై దృష్టి సారించాలి

**- కెసిఆర్, కేటీఆర్ ను విమర్శిస్తే అభివృద్ధి జరగదు**
**- ముంపు గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయాలి**
**- వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

కెసిఆర్ కేటీఆర్ ను విమర్శిస్తే వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి జరగదని, ముంపు గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయాలని, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విపక్షాలను విమర్శించడం మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వేములవాడ ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ పై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు భాష, గౌరవం పాటించాలని హితవు పలికారు. నాలుగు సార్లు ఓడిపోయి ఒకసారి గెలిచినంత మాత్రాన అహంకారం తగదని అన్నారు. గత రెండేళ్లలో వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మోతుకురావుపేట%-%చందుర్తి రోడ్డు, ముంపు గ్రామాల నిర్వాసితులకు రూ.5.04 లక్షల పరిహారం, మహిళలకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి హామీలు అమలుకాలేదని విమర్శించారు. అలాగే, దేవాలయ అభివృద్ధి పనులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, కూరగాయల మార్కెట్ షెడ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూడా స్పష్టత లేదని ఆరోపించారు. భారీ ప్రాజెక్టుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ముందుగా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పాలన సాగించాలని ఆది శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి రామచంద్రం, నిమ్మశెట్టి విజయ్, కందుల క్రాంతి కుమార్ తదితరులున్నారు.

## మల్లేష్ కు కూల్చిన చోటే షాపు నిర్మాణం చేసి ఇవ్వాలి

**- చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించి దుకాణాలు ఉచితంగా ఇవ్వాలి**
**- న్యాయం జరుగాకపోతే మున్సిపల్ ముట్టడి**
**- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23:**

సుందరీకరణ అభివృద్ధి పేరిట దుకణాలు కులగోడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విధ్వంసం సృష్టిస్తున్నారు కాంగ్రెస్ పాలకులు... గతంలో ఓనర్లు ఉన్నవారిని కిరాయిదారులు మార్చుతున్నారు... అభివృద్ధి సాకుతో ఓ పెద కుటుంబాన్ని రోడ్డుమీద పడేసారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తలో అక్రమంగా కుల్చివేసిన ఆకుల మల్లేష్ తిరిగి షాపు నిర్మాణం చేసి ఇవ్వాలని గతంలో కుల్చివేసిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం అందించి దుకణాలు నిర్మాణం చేసి ఉచితంగా అందించాలని, దినికి పూర్తి భాద్యత స్దానిక ఎమ్మెల్యే తీసుకోవాలని

రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. మంగళవారం అక్రమ కుల్చివేతలకు నిరసనగా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్దానిక



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కూల్చివేత బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు.

రామగుండం లో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని కమీషన్ల కోసమే కుల్చడం జరుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాల కాలంగా అభివృద్ధి సుందరీకరణ సాకుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కుల్చివేతలతో నాశనం చేశారన్నారు. ఒక పెద కుటుంబానికి చెందిన ఆకుల మల్లేష్ లలిత దంపతులకు చెందిన షాపును మున్సిపల్ వారు చెప్పినవిధంగా సెట్ బ్యాక్ తీసుకోవాలని చెబుతే అధే విధంగా సెట్ బ్యాక్ తీసుకుని మిగిలిన కట్టాడాన్ని ఉంచితే కాంగ్రెస్ నాయకులు విజయ్ వచ్చి ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని, ఆకుల లలితతో మాట్లాడమని చెప్పి అదే రోజు అర్ధరాత్రి మల్లేష్ షాపును కుల్చడం దుర్మార్గం అన్నారు. మల్లేష్ షాప్ కు పర్మిషన్ ఉన్నా ఎందుకు కుల్చారని ప్రశ్నించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేసిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి చేపడుతున్న నిర్మాణాల్లో కుల్చివేతకు గురైనా చిరు వ్యాపారులకు ఉచితంగా అందించాలన్నారు. రెండు రోజుల్లో కుల్చిన స్దలంలో తిరిగి నిర్మాణం చేయాలని, లేదంటే బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడి చేస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి, మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణవేణీ, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, జనగామ కవిత సరోజిని, బాదె అంజలి, నాయకులు నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, అచ్చే వేణు, పిల్లి రమేష్, దొమ్మేటి వాసు, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావన్, నీరటి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, జిట్టవేన ప్రశాంత్, ఈదునూరి శ్రీకాంత్, వీరాలాల్, అర్శనపల్లి శ్రీనివాస్, కొడి రామకృష్ణ, గుంపుల లక్ష్మి, నిమ్మరాజుల సాగర్, చింటూ, యాసర్ల తిమ్మెతి, కనకరాజు, గుర్రం పద్మ,

తెలుగు-వెలుగు

బుధవారం డిసెంబర్ 24 2025

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

» రెండేళ్ల పాలనలో జర్నలిస్టులకు చేసింది శూన్యం
» ప్రకటనలే తప్ప అమలులో ఒక్క సమస్యకూ పరిష్కారం లేదు
» అక్రెడిటేషన్ల జీవో 252 జర్నలిస్టుల గొంతు నొక్కేలా ఉంది
» జీవోను వెంటనే రద్దు చేసి సవరించాలి – టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్
» కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి
» టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య






**తెలుగు వెలుగు ప్రతినిధి సూర్యాపేట, డిసెంబర్ 23 :**
రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గడిచిన రెండేళ్ల కాలంలో జర్నలిస్టులకు చేసింది ఏమీలేదని, చేసిన మేలు పూర్తిగా శూన్యమని ఆయన ఆరోపించారు.
మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మామిడి సోమయ్య మాట్లాడుతూ రెండేళ్ల నిర్లక్ష్యం తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని మండిపడ్డారు.

**జర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు?**
'అక్రెడిటేషన్ రూల్స్%–%2025' పేరిట జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని, జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఈ నిబంధనలు రూపొందించారని ఆయన విమర్శించారు. జర్నలిస్టులకు మేలు చేయాల్సిన ప్రభుత్వం, వారిని ఇబ్బందులకు గురిచేసే జీవోలు ఎందుకు తెస్తోందని ప్రశ్నించారు.
ఈ జీవో ద్వారా కేవలం కొద్దిమంది పెద్ద మీడియా సంస్థల జర్నలిస్టులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని, మెజారిటీ జర్నలిస్టులకు ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పత్రికల జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పత్రికలను పూర్తిగా చిదిమేసే విధంగా ఈ జీవో ఉందని, ఇది "మూలిగే నక్క మీద తాటి పండు పడినట్టుగా" మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జీవో 239కే మరో రూపమే జీవో 252**
గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు, ప్రస్తుతం తీసుకొచ్చిన జీవో 252కు పెద్దగా తేడా లేదని, పేర్లు మారాయే తప్ప విధానాలు మారలేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ చివరకు చిన్న, మధ్య తరహా పత్రికల గొంతు నొక్కేలా రూల్స్ తయారు చేశారని ఆయన దుయ్యబట్టారు.

**అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులూ లేవు**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యల్లో ఒక్కటైనా పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తూ, కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.
ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని, జర్నలిస్టులను మభ్యపెట్టే తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశం పూర్తిగా గాలికొదిలేశారని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ ప్రభుత్వం తన హామీల నుంచి తప్పించుకుంటోందని ఆరోపించారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదు**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం తగదని, జీవో 252ను వెంటనే రద్దు చేయాలి లేదా పూర్తిగా సవరించాలి అని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

**ఇతర రాష్ట్రాల్లో పెన్షన్%ా% మన రాష్ట్రంలో ఎందుకు లేదు?**
ఈ సమావేశంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీమ్‌ను తెలంగాణలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న, మధ్య తరహా పత్రికలు మరింత దయనీయ స్థితికి చేరాయని, అడ్వర్టయిజ్‌మెంట్లు లేక, రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.
జర్నలిస్టుల సమస్యలపై ఈ నెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడంతోనే ప్రభుత్వం హడావుడిగా అక్రెడిటేషన్ల జీవో జారీ చేసిందని, మిగతా సమస్యలపై మాత్రం ఇప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని ఆయన విమర్శించారు.
ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.
కమిటీ అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్యను నియమించగా, కో–కన్వీనర్లుగా ముషం హరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ, దోరేపల్లి శ్రీనివాస్, తాందారుపల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), ఒగ్గు సోమన్న, కొంగల సతీష్, షేక్ నజీర్, వంగాల వెంకన్న తదితరులను నియమించారు.
ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.

# ప్రతి ఒక్కరూ శాంతి, సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

– జోగిపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
– పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
శాంతి, ప్రేమ, సేవా గుణానికి ఏసుక్రీస్తు ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలోని శ్రీరామ్ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గం మానవాళికి ఆదర్శమన్నారు.
సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలన్నారు. అన్ని వర్గాల పండుగలను గౌరవించి, ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలు చర్చిల పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# నిస్సహాయ మహిళా వ్యాపారికి అండగా భరోసా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23:**
రామగుండంలోని సండే మార్కెట్ లో పల్లికొండ రాజేష్ భరోసా సహకారంతో గత కొంతకాలంగా కూరగాయలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న కనకమ్మకి దాత శ్రీనివాస్ మోలుగూరి యూఎస్ఏ సహకారంతో భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా పలువురు పుర ప్రముఖుల మధ్య ఎండకు రక్షణగా గొడుగు అందజేశారు. అనంతరం పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ కూరగాయలు అమ్ముకునే సందర్భంలో ఎండకు కూరగాయలు వాడిపోకుండా చిరు వ్యాపారం చేసుకునే మహిళకు ఎండ దెబ్బ తగలకుండా రక్షణగా ఉండడానికి గొడుగు కావాలని చెప్పిన వెంటనే స్పందించిన భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా, దాత శ్రీనివాస్ మోలుగూరి యూఎస్ఏ సహకారంతో గొడుగు అందజేయడం చాలా ఉపయోగకరమని, మాతృదేశం మీద ప్రేమతో నిసహాయులకు చేస్తున్న శ్రీనివాస్ మొలుగూరి యూఎస్ఏ సేవలు అభినందనీయమని, రాబోయే రోజుల్లో మరింత మంది నిస్సహాయులకు వారి సేవలు ఇలాగే కొనసాగాలని, ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీనివాస్ ములుగురి యూఎస్ఏకి, భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమకి ఈ కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

– మామిడిపల్లి మాఘమాస జాతరపై ప్రభుత్వ విప్ సమీక్ష



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాఘ అమావాస్య జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మాఘ అమావాస్య జాతర సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు,భద్రతపై వివిధ శాఖల అధికారులతో దేవాలయ ఆవరణలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కు ఆలయ ఈవో రమాదేవి స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, త్రాగునీటి సదుపాయం, క్రమ పద్ధతిలో క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీటితో పాటు రవాణా సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు,పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ?జాతర సమయానికి ముందే అన్ని పనులు పూర్తి చేసి, భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం కలిగేలా చూడాలని కోరారు. అలాగే ఆలయ అభివృద్ధిపై స్పందిస్తూ ఆలయ ప్రాంగణంలో నూతన కళ్యాణ మండపం, స్వామివారి వంటశాల, పదివేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మాఘ అమావాస్య జాతరను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు వర్ధంతి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23:**




ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్ఎస్యూఐ అధ్యక్షులు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడుతూ వారు దేశానికి చేసిన విశిష్ట సేవను గుర్తు చేస్తు పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణమని, అలాంటి నాయకుల ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమలో బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, దీటి బాల రాజు, తిప్పారపు శ్రీనివాస్, మారెల్లి రాజిరెడ్డి, కొప్పుల శంకర్, జాలి రాజమణి, దాసరి ఉమా సాంబ మూర్తి, రేణికుంట్ల అరవింద్, స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఆవిర్భావం





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23:**
నేడు కళలు కళాకారులు ప్రజా జీవనంలో ఈ సమాజంలో ఎంత ప్రాముఖ్యత సంపాదించుకుందో మీ అందరికీ తెలిసిన విషయమే. ఇలాంటి సమయంలో ఇవాళ సోషల్ మీడియా మాధ్యమా వేదికలు అందుబాటులో ఉండి వారిలో ఉన్న కలని ప్రదర్శించుకోవడానికి ఒక గొప్ప అవకాశంగా మారింది. ఈ తరుణంలో వాటిని సరైన దిశగా ప్రపంచ ప్రజల ముందుకి వెళ్లడానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న ప్రతి కళాకారుడికి ఒక వేదికను కల్పించి వారిలోని ప్రతిభకు గుర్తించి తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి శాఖ ఈ రంగంలో వస్తున్న అనేకమైన సమస్యలు ఇక్కట్లు ఇబ్బందులు లేని విధంగా పనిచేయడం కోసం కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా నిరంతరం పనిచేయడం కోసం మీ ముందుకి వస్తుంది. మంగళవారం జిల్లాలో ఉన్న ప్రతి పల్లెలో, ప్రతి మూలలో ఉన్న కళాకారుని తీసుకువచ్చి ఈ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం ఇవాళ మన జిల్లాలో ఉన్న కళాకారులందరి కోసం తాత్కాలికంగా అడ్వైజరీ కమిటీలో దామెర శంకర్, దయానంద్ గాంధీ, పిస్ అమరేందర్, సిహెచ్ ఉపేందర్ సూచనలు పాటిస్తూ కన్వీనర్ గా అమేజింగ్ స్టార్ అశోక వేముల, కో కన్వీనర్స్ గా (గర్రెపల్లి) నుండి ఆంజనేయులు, (సుల్తానాబాద్) నుండి దాసరి కుమార్, (పెద్దపెల్లి) నుండి బొడ్డుపల్లి రామ్మూర్తి, (గోదావరిఖని) నుండి జక్కని శ్రీలత, మేకల శ్రీకాంత్, నగునూరి విజయ్, బడికల గణేష్, దామెర రాజేష్ గారు, (కమాన్పూర్) నుండి మేకల మారుతి, (మంథని) నుండి రోయ్ వేణుగోపాల్ ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి కళాకారుడికి ఈ సంఘంలో బాధ్యులనుగా చేసి వారందరి ప్రతిభను ప్రపంచాన్ని చాటి చెప్పడం కోసం ఈ తాత్కాలిక కమిటీతో త్వరలో పూర్తిస్థాయిలో సంఘం నిర్మాణం చేసుకొని ముందుకు వెళ్లడానికి

# మాట తూలిన నటుడు శివాజీ విమర్శలు రావడంతో క్షమాపణలు

స్త్రీల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం చెలరేగడంతో క్షమాపణలు చెప్పారు. మంచి మాటలు చెప్పే ఉద్దేశంలో రెండు అసభ్య పదాలు దొర్లాయని, వాటి వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లోనే ఉంటుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదిక వీడియో విడుదల చేశారు. ఇటీవల పలువురు హీరోయిన్స్ ఇబ్బంది పడిన సందర్భాన్ని ఉద్దేశిస్తూ 'దండోరా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడాను. నాలుగు మంచి మాటలు చెబుతూనే రెండు అసభ్య పదాలను ఉపయోగించా. వాటి వల్ల ఎవరికైనా మనోభావాలు దెబ్బ తింటాయి. నేను మాట్లాడింది అమ్మాయిలందరినీ ఉద్దేశించి కాదు. 'బయటకు వెళ్లినప్పుడు మంచి దుస్తులు వేసుకుని ఉంటే మీకు ఈ ఇబ్బంది ఉండేది కాదేమోనమ్మా' అనే ఉద్దేశం తప్ప, ఎవరినీ అవమాన పరచాలని కాదు. ఏదైనా రెండు అసభ్య పదాలు దొర్లాయి. అందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా.

# అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా వేములవాడ న్యాయవాదులు

– శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోర్టులో వాదించడానికి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కేశన్న గారి గోపికృష్ణ,రేగుల రాజ్ కుమార్ ను నియమిస్తూ మంగళవారం భారత ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకనుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోర్టుల్లో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలకు సంబంధించి కేసులను వీరే పరిశీలిస్తారు. ఈ సందర్భంగా గోపికృష్ణ, రాజ్ కుమార్ కు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు-వెలుగు

బుధవారం డిసెంబర్ 24 2025

# సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

» వ్యవసాయం ఆశించిన స్థాయిలో లాభసాటిగా మారడం లేదు
» కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి ప్రోత్సహం
» ఎక్కువ దిగుబడి వచ్చే వంగడాలను రైతులకు పరిచయం చేయాలి
» రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను కూడా పెంచాలి
» శాస్త్రవేత్తలు రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించాలి







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మల్లించినప్పుడే రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం రఘునాథపల్లి మండలం నీడిగొండలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ కొత్త రకం విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పత్తి సాగు, ఉత్పత్తి పెంచడానికి రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి ప్రతీ సంవత్సరం ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నప్పటికి ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదని అన్నారు. పత్తిలో అధిక సాంద్రత పాటిస్తే ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్న సలహాలను రైతులు పాటించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీలు బోనస్లు ఉచిత విద్యుత్ రైతు భరోసా వంటి పథకాలతో ఏడాదిలో ఒక ఎకరానికి 20,000 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎక్కువ క్రిమిసంహారక మందులు వాడటం వల్ల భూమి సాంద్రత కోల్పోవడంతో పాటు అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను కూడా పెంచాలని బాడీ పశువుల ద్వారా అదనపు ఆదాయం సమకూర్తుందని తెలిపారు. అలాగే సేంద్రియ వ్యవసాయానికి పశువుల పేడ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఎరువులు క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించాలని అప్పుడే వ్యవసాయం క్షేత్రంలోని వాస్తవ పరిస్థితుల పైన అవగాహన కలుగుతుందని సూచించారు. రైతులు ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి తెలిపారు. రైతులు ఎక్కువగా మరి పత్తి మొక్కజొన్న వంటి పంటలనే ఎక్కువగా వేస్తున్నారని అలా కాకుండా ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు వంటి పంటలను కూడా పండించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ.... సేంద్రియ వ్యవసాయానికి రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. అధిక సాంద్రతతో పత్తి పంటను పండించేందుకు అవసరమైన సలహాలు సూచనలను శాస్త్రవేత్తలు రైతులకు తెలియజేయాలని అలాగే పత్తి పంటకు వచ్చే తెగుళ్ల నివారణకు సేంద్రీయ పద్ధతులను అనుసరించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అధిక ఎరువులు క్రిమిసంహారక మందులు వాడటం వలన ఎదురయ్యే ఇబ్బందులను రైతులకు వివరించాలని తెలిపారు. ప్రధాన పంటలతో పాటు రెండో పండగ రాగులు, సజ్జలు జొన్నలు వంటి చిరుధాన్యాలను పండించాలని తెలిపారు. అవసరం మేరకు మాత్రమే యూరియాను ఉపయోగించాలని అధికమవుతాదిలో యూరియాను వాడటం వల్ల భూమి సాంద్రత కోల్పోతుందని తెలిపారు. ఎవరి యొక్క బదులు నానో యూరియాను రైతులు ఉపయోగించాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

44

# దేశానికి పి.వి నరసింహా రావు అందించిన సేవలు చిరస్మరణీయం

» టి-పిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్ రావు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీకి టి-పిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్ రావు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా హనుమకొండలో ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన యోధుడు, విప్లవాత్మక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో భారతదేశం ఏకమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు పునాదులు వేసిన మహోన్నతుడు. నాటి ప్రపంచ ఆర్థికవిధానలకు అనుగుఅంగా సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక స్థితిని చక్క దిద్దిన దార్శనికుడు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని, ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, టిపిసిసి మాజీ కార్యదర్శి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని పీవీ నర్సింహారావుకి నివాళులు అర్పించారు.

# నగరంలో ప్రభుత్వ భూముల వేలం పాటలు ఆపాలి

» గత ప్రభుత్వం అక్రమంగా ఇచ్చిన లీజులని రద్దు పరచాలి
» ప్రెస్ మీట్ లో వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
పరిపాలన అవసరాలు, ఉద్యోగుల జీత భత్యాల కోసమని ప్రస్థుత జీడబ్ల్యూఎంసీ పాలకవర్గం,స్థానిక (ప్రజాప్రతినిధులు(ఎమ్మెల్యేలు) రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో విలువైన ప్రభుత్వ భూములను తక్కిన ధరలకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ చర్యను సకాలుగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమన్నారు. బస్టాండ్ కు కూతవేటు దూరంలో కూడా లేని అత్యంత విలువైన సర్వేనెం.. 1066 లో ప్రభుత్వ భమిని 'కుడా' వేలం వేయడానికి నిర్ణయించుకొని తేదీని సైతం నిర్ణయించి వేలంపాటకు పిలిచిందని, వామపక్షాలు, ఇతర ప్రజాసంఘాలు, పౌరసంఘాల వ్యతిరేకతతో తాత్కాలికంగా వేలంపాటను నింపుదల చేసినా - ఆ ఆలోచనను విరమించుకోలేదన్నారు. నగరపాలక సంస్థకు డబ్బులే అవసరమైతే ఇతర మార్గాలు అన్వేషించాలని,రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి కానీ ఆస్తులు అమ్మడం సరైంది కాదన్నారు. పైగా అనేక ప్రభుత్వ కార్యాలయాలూ, విద్యార్థుల హాస్టల్లూ ఆద్దె భవనాల్లో నడుస్తున్నాయని, భవిష్యత్తులో వీటికి నిర్మాణానికి భూమి ఎక్కడి నుండి తేస్తారని ప్రశ్నించారు. అందుకే ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అవసరాలకైనా వాడాలి, లేదంటే నిరుపేదలకైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలోని అత్యంత విలువైన భూములు కొన్నింటిని నామ మాత్రపు ధరకే పలుకు బడి కలిగిన,ప్రజాప్రతినిధులు కొద్ది మందికి లీజుకు ఇచ్చారని,ప్రజా ప్రతినిధులే తీజు పేరుత కబ్జా చేశారని ప్రజలు అనుమానిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం లీజుల పేరుతో దారాదత్తం చేసిన వ్యవహారాన్నంతా విచారణ జరపాలని,అక్రమమని తెలితే అట్టి భూములను వెనక్కి తీసుకోవాలని కోరారు. నగరంలో అనేక దశాబ్దాలుగా కమ్యూనిష్టుల పోరాటాల వల్ల ప్రభుత్వ భూములు రక్షించబడ్డాయని, కొద్ది పాటి పేదలకు దక్కినప్పటికీ, ఎక్కువ భాగం ఆక్రమణ దారుల చేతుల్లోనే ఉన్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో పలుకుబడి కలిగిన వ్యక్తులు, ధనవంతులు ఆక్రమించుకొన్న అట్టి ప్రభుత్వ భూములను వెలికి తీసేందుకు నగరవ్యాపితంగా సర్వే చేసి అట్టి భూములను స్వాధీనపరచు కోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నగరంలో మొత్తం ప్రభుత్వ భూముల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇట్టి భూసమస్యల సాధనకు ప్రభుత్వము, ప్రజాప్రతినిధులతో, అధికారులు దిగొచ్చేంత వరకు ప్రజల్ని చైతన్య వంతం చేస్తూనే ఒక ఉద్యమాన్ని రూపొందించబోతున్నామని, అందుకు సంభందించిన కార్యాచరణను త్వరలో ప్రకటించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, సీపీఐ జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం, మద్దెల ఎల్లేష్, కొట్టెపాక రవి, సీపీఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, కర్ర రాజిరెడ్డి, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు నున్నా అప్పారావు, భారత్ బచావో నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మై ఓం సాయి ఫోటోగ్రఫీకి 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం'



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
కలాలీ జైస్వాల్ సభ వార్షిక సమ్మేళనం -2025 వేడుకలు బాగ్ లింగంపల్లిలోని టీఎస్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థకు 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం' అందించారు. ఫోటోగ్రఫీ సంస్థ శ్రేష్టతను సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ చంద్రముఖి సునేహ్రా ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పురస్కారాలను ప్రధానం చేశారు. మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థ తరపున రాయ్ దుర్గేష్ నందిని జైస్వాల్, కుమారి రాయ్ రిద్ధి జైస్వాల్ అవార్డును స్వీకరించారు.

# క్రైస్తవం అంటే జీవన విధానం నేర్పే మార్గం..

» రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని మతాలకు సమ ప్రాధాన్యత
» ఏ సమస్యను అయినా పరిష్కరించగలిగేది చదువు ఒక్కటే..
» ఆ దిశగా పాస్టర్స్ సందేశాలు ఇవ్వాలి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
క్రైస్తవం అంటే మతం కంటే ఎక్కువ అని, బ్రతుకు మార్గాన్ని నిర్దేశించిదే క్రిస్టియానిటీ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కే.ఆర్ గార్డెన్స్ లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, పాస్టర్స్ తో కలిసి కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించాలననే ఆలోచనలతో అన్ని మతాల పండగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు విందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇదొక చక్కటి సాంప్రదాయం అని, బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగ ఈ మూడు పండుగలను కూడా రాష్ట్ర పండుగలుగా గుర్తించి ఆయా మతాలను గౌరవించడం, ప్రభుత్వమే అధికారికంగా పండుగలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. ఈ సాంప్రదాయం మతసామరస్యాన్ని కాపాడడానికి, మతాల మధ్యన విద్వేషాలను తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. కొన్ని పండుగలు కొన్ని ప్రాంతాలకు, దేశాలకే పరిమితం అవుతాయాని కానీ క్రిస్మస్ పండుగ మాత్రమే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో చాలా గొప్పగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. క్రైస్తవం అంటే మతం కంటే ఎక్కువ అని అది జీవన విధానాన్ని నేర్పే ఒక మార్గం అని తెలిపారు. ఏసు ప్రేమను పంచండి, శాంతిని నెలకొల్పాలనే సందేశం ఇచ్చారని దాన్ని ప్రతీ ఒక్కరు పాటించాలని సూచించారు. ప్రేమను పంచే ప్రయత్నం చేయాలి, దయా గుణాన్ని కలిగి ఉండాలి, తప్పులు చేసిన వాళ్లను క్షమించే గుణం ఉండాలి, పది మందికి సహాయపడే ఓర్పు, నేర్పు కూడా ఉండాలని సూచించారు. అంతేకాదు తప్పు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పాస్టర్స్ ప్రార్థనా మందిరానికి వచ్చే తల్లిదండ్రులతో ఎన్ని కష్టాలున్న ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పిల్లలను బాగా చదివించే విధంగా సందేశం ఇవ్వాలని తెలిపారు. సమాజంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించడానికి విద్య ఒక్కటే మార్గం అని అన్నారు. విద్య ద్వారా మంచి గుర్తింపు, ఉపాధి దొరుకుతుందని తెలిపారు. పిల్లలు, యువకులు మత్తు పదార్థాలకు, మద్యపాననికి దూరంగా ఉండే విధంగా పాస్టర్స్ చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడివోలు, పాస్టర్స్, క్రిస్టియన్ మత పెద్దలు, క్రిస్టియన్ సోదర సోదరిమనులు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పటి రాజేందర్ ను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు వినయభాస్కర్, నేతలు

**తెలుగు వెలుగు కాజీపేట, డిసెంబర్**



జి డబ్ల్యు ఎం సి 47వ డివిజన్ లోని బాపూజీ నగర్ కు చందిన సీనియర్ నాయకులు,, స్వర్గీయ దాస్యం ప్రణయభాస్కర్ కి,అత్యంత సన్నితులు, ఇటీవల హాస్పిటల్ లో చికిత్స తీసుసోని, నివాసానికి చేరుకున్న దుప్పటి రాజేందర్ ఆరోగ్యపరిస్థితి తెల్సుకొని,హనంకొండ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ చీఫ్ విప్,హనంకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినాయభాస్కర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, దువ్వ నరేష్, మర్యాల క ృష?, ఏ రాజకుమార్, ఎం రాజకుమార్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గున్నారు.

# చెక్‌డ్యామ్‌లు కూలాయా..కూల్చివేశారా ?

**కరీంనగర్,డిసెంబర్23**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెంచడంతోపాటు రైతులకు సాగునీరు ఇచ్చేందుకు గతంలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో వందల కోట్లు ఖర్చుచేసి నిర్మించిన ఈ చెక్‌డ్యామ్స్ ద్వారా దాదాపు 10 వేల ఎకరాల్లో సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. కానీ ఇప్పుడు వాటి ఉనికే ప్రశ్నార్ధకం కావడం ఆందోళన కలిగిస్తోంది. చెక్ డ్యామ్స్ వరుసగా కూలిపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్‌లో గుంపుల-తనుగుల గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ రాత్రికి రాత్రే కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. తిరిగి రెండ్రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి శివార్లలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ రెండిటి ఆధారంగా వందల ఎకరాలు సాగవుతున్నాయి. ఉన్నట్టుండి రెండూ కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల రైతాంగానికి తీరని నష్టం జరుగుతోంది. ఆ నష్టం ఒక ఎత్తయితే? అసలు ఉన్నట్టుండి ఈ చెక్ డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోతున్నాయి? ప్రమాద వశాత్తు అలా జరుగుతోందా? లేక పనిగట్టుకుని ఎవరైనా కూల్చేస్తున్నారా అన్న ప్రశ్నలకు ప్రస్తుతానికి సమాధానం దొరకడం లేదు. నిజానికి వరుసగా కుప్పకూలే అవకాశం లేదు. దీంతో ఇప్పుడీ ఘటను రాజకీయంగా వేడి రాజేస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల పరస్పర విమర్శలు పెంచేస్తున్నాయి. చెక్ డ్యామ్‌లు కూలిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ నేతలు అక్కడకు వెళ్ళి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయించిన నాసిరకం పనులు, అనాలోచిత చర్యల వల్లే చెక్ డ్యామ్ కూలిందని ఆరోపించారు. దాంతో బీఆర్ఎస్ నేతలు క్షేత్రస్థాయికి వెళ్లి అధికార పార్టీపై ఎదురుదాడి మొదలు పెట్టారు. తనుగుల దగ్గర కూలిన చెక్ డ్యామ్ దగ్గరికి మాజీ మంత్రులు హరీష్, గంగుల వెళ్లి ఇసుక మాఫియా కోసమే బాంబులు పెట్టి పేల్చివేశారని ఆరోపించారు. అది కూలిపోయిందా పేల్చివేశారా అన్న చర్చలు, విచారణలు జరుగుతుండగానే అడవి సోమన్ పల్లి వద్ద ఉన్న చెక్ డ్యామ్ కొట్టుకుపోవడం ఇంకా సంచలనమైంది. అడవి సోమన్ పల్లి విచారణకు బీఆర్ఎస్ నిజ నిర్ధారణ బృందాన్ని పంపింది. నీటిపారుదల నిపుణులు, బీఅరెస్ నేతలతో కూడిన ఆ టీమ్ శనివారం అక్కడకు చేరుకుని చెక్ డ్యామ్ కూలిపోలేదని కూల్చివేశారని ప్రకటించింది. దానికి తోడు ఆదివారంనాడు మీడియాతో మాట్లాడిన కేసీఆర్ కూడా చెక్ డ్యామ్‌లను బాంబులు పెట్టి పేల్చివేస్తారా?? ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తారా..? మేం అధికారంలోకి రాగానే దోషులు పాతాళంలో ఉన్నా పట్టుకు వస్తామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు చెక్ డ్యామ్‌ల చుట్టూ ఏం జరుగుతోందన్న చర్చలు నడుస్తున్నాయి. లక్షలాది క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు కూడా చెక్కుచెదరకుండా ఉన్న చెక్ డ్యామ్స్ ఉన్నట్టుండి, అదీ కూడా ఎలాంటి వరదలు లేని టైంలో ఎలా కొట్టుకుపోతాయని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. ఇసుక మాఫియా కోసం అధికార పార్టీ నేతలే ఇలాంటి దుశ్చర్యలకు పాలడ్డారంటూ విమర్శలు మొదలుపెట్టారు. బాంబులు పెట్టి పేల్చారంటూ ప్రతిపక్ష నేతలు పదే పదే ప్రస్తావించడం అధికార పార్టీకి కాస్త ఇబ్బందిగానే మారింది. నాణ్యతాలోపం వల్లే కూలిందని తొలుత ప్రకటించిన కారణంగా ఇప్పుడు ఆత్మరక్షణలో పడ్డామన్న అభిప్రాయం పెరుగుతోంది. లోకల్ లీడర్స్ తొందరపాటు వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని హస్తం క్యాంపులో
చర్చలు సాగుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోయాయా.. లేక కూల్చివేశారా..? అనేది తేల్చాల్సింది ప్రభుత్వమే. ఇందుకు కారణమైన వారిని పట్టుకుని శిక్షించాల్సిందే.

# శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ లో..
# ఘనంగా 21వ వార్షికోత్సవ & రామానుజన్ జయంతి వేడుకలు

» విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అతిథులు, విశిష్ట అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులను అలరించాయి

» శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి - అరుణ రెడ్డి ఆధ్వర్యంలో.. వేడుకలు










**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
హనుమకొండ శ్రీనివాస రామానుజన్ స్కూల్ లో సోమవారం 21వ వార్షికోత్సవ వేడుకలు మరియు రామానుజన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వంగల గోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ రాధాకృష్ణమాచార్యులు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సుధీర్ సా%శీ%ద్ర, విశిష్ట అతిథులకు శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి-అరుణ రెడ్డి ఢమరుకాలు, కోలాటాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్కృతి కార్యక్రమాలు, విద్యార్థులు ఆటపాటలు అందరినీ అలరించాయి. అనంతరం ప్రధాన అతిథి-ప్రొఫెసర్ వంగల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనానికి మాత్రమే కాదని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే జీవన సాధనమని, ఎందరినో గొప్పవాళ్లుగా తీర్చిన దిద్దిన వేదిక శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అని అన్నారు. అదేవిధంగా గౌరవ అతిధి ప్రొఫెసర్ రాధాకృష్ణమాచార్యులు మాట్లాడుతూ.. ఆలోచన శక్తి, తార్కిక దృష్టి, క్రమశిక్షణ కలిసినప్పుడే నిజమైన విద్యా ఫలితాలు ప్రతిఫంభిస్తాయన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు ఆ లక్షణాలు స్పష్టంగా దర్శనమిస్తున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర బ్యాడ్మింటన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిపా దాగి ఉంటుందని, వారి సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. అలాగే సామాజిక సేవ ప్రతినిధి మాట్లాడుతూ.. విలువలతో కూడిన విద్య సమాజాన్ని మారుస్తుందని, ఈ పాఠశాల అలాంటి మార్పుకు బలమైన పునాది వేస్తోందన్నారు. అలాగే పూర్వ విద్యార్థి డాక్టర్ సాయి నేత్ర మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకుని నిరంతర శ్రమతో వాటిని సాధించాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సిల్డ్స్, ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, పుర ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
3

## కాజీపేటలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకల్లో దాస్యం వినయ్ భాస్కర్

» వరంగల్ బిఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో..





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
కాజిపేట్ బాపుజీనగర్ 47 డివిజన్ లో మంగళవారం వరంగల్ బిఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ విచ్చేసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. పాస్టర్ జాషువా ప్రార్థన మరియు బైబిల్ వాక్యాలను చేసిన అనంతరం వేడుకలకు వచ్చిన వారికి ఉద్దేశించి వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. గత 25 సం నుండి క్రిస్మస్ వేడుకలను ప్రతి సంవత్సరము గబ్బేట శ్రీనివాస్ నిర్వహిస్తున్నారని ప్రభు యేసు మార్గంలో ప్రేమించాలని వారు ప్రేమ దయ స్నేహం ప్రజలతో మంచి గౌరవం గా ఉండాలని బైబిల్ లోని వాక్యాలను చాలావరకు ఆచారి స్థానాన్ని తెలంగాణ రాష్ట్ర మన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాల వారికి పండుగలు క్రిస్మస్ లకు బట్టలు, ముస్లింలకు వారికి రంజాన్లతో పాటు హిందువులకు బతుకమ్మ చీరలు, అన్ని మతాలు వారిని సమానంగా చూసే పార్టీ ఒక బీఆర్ఎస్ పార్టీ అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్ 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు సుంచు కృష్ణ కాటపురం రాజు ఆఫ్జాల్ సోని గబ్బేట కరుణ్ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజ్ బేధరకోట రంజిత్ తేలు సారంగపాణి బరిగెల వినయ్ మహుమ్మద్ సుంచు అశోక్ హుస్సేన్ దువ్వ నరేష్ బొల్లె కుమార్ కాళేశ్వరం శ్రీకాంత్ రామగిరి రాంచందర్ మర్యాల కృష్ణ తండమళ్ళ వేణు, మతిన్, మంద రాజ్ కుమార్, బరబరి శ్రీకాంత్, బిల్డర్ రాజ్ కుమార్, బండి విజయ్, మంద శ్రీనివాస్, యాకుబ్, రాబర్ట్ నాయిని విజయ బంగారు సవిత కొండేటి మంజుల బంగారి రజిని నవత ఎనగందుల సురేష్ కొండేటి వివేక్ గబ్బేట సింయోన్ మైదం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులుగా వరంగల్ ఉమ్మడి జిల్లా న్యాయవాదులు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
ఇటీవల (ఈ నెల 20, 21) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదులకు చోటు దక్కింది. హనుమకొండ బార్ కు చెందిన సాయిని నరేందర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సీనియర్ న్యాయవాది చిల్లా రాజేంద్రప్రసాద్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వరంగల్ బార్ కు చెందిన సీనియర్ న్యాయవాది తీగల జీవన్ గౌడ్, భూపాలపల్లి బార్ మెరుగు రవీందర్ లను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ బార్ చిలుకమారి వెంకటేశ్వర్లు, భూపాలపల్లి బార్ పంచగిరి బిక్షపతి, ములుగు బార్ రంగోజు బిక్షపతి లను రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా, రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక సభ్యులుగా వరంగల్ బార్ జన్ను పద్మ, హనుమకొండ బార్ ఎగ్గడి సుందర్ రామ్, పల్లె ప్రశాంత్, నర్సంపేట బార్ పండగ శ్రీనివాస్, మహబూబాబాద్ బార్ బుర్ర శ్రీనివాస్, ములుగు బార్ సాయిబాబా లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పట్ల మేము చేస్తున్న ఉద్యమాలను గమనించి తమకు రాష్ట్ర కమిటీలో బాధ్యతలు ఇచ్చిన ఐ ఎల్ పి ఎ జాతీయ కమిటీ నాయకురాలు సుజాత కె చౌదంటే, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జె శాంసన్, నియామక కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఐ ఎల్ పి ఎ నిర్మాణం, కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఐ ఎల్ పి ఎ ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీలో బాధ్యతలు స్వీకరించిన నాయకులకు హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలస సుధీర్, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ వేణుగోపాలచారి, భూపాలపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసాచారి, ఐ ఎల్ పి ఎ వరంగల్, హనుమకొండ జిల్లాల కన్వీనర్లు విలాసాగరం సురేందర్ గౌడ్, ముచ్చు రాజేందర్, బార్ కన్వీనర్లు పెండ్యాల అనిల్ కుమార్, పూసపెల్లి శ్రీనివాస్, ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా నాయకులు కొండి రవీందర్, మేకల అశోక్, బొల్లి సారంగపాణి, స్వామిదాస్ బానోతు, న్యాయవాదులు అంబరీషరావు, వినయ్ కుమార్, మామిడాల సత్యనారాయణ, బల్ల మహేందర్, కె నిర్మలా జ్యోతి, లడే రమేష్, సిరిమల్ల అరుణ, శశిరేఖ తదితరులు అభినందనలు తెలిపారు.

## జాతీయ రహదారి 163 డిజైన్, నిర్మాణం పూర్తిగా లోపభూయిష్టం!

» జాతీయ రహదారి 163పై అత్యధిక ప్రమాదాలు జాతుగుతున్నాయి

» రహదారి నిర్మాణంలో ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించలేదు

» అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాదల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి

» జిల్లాలో రెండవ పంటకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందించాలి

» రైతులకు యూరియ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

» అప్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలి






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
జాతీయ రహదారి 163 నిర్మాణం ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా పూర్తి లోపభూయిష్టంగా జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ, నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా రహదారుల భద్రత పై నేషనల్ హైవే అథారిటీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. జాతీయ రహదారి 163 డిజైన్ గాని, నిర్మాణం గాని ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా పూర్తిగా లోపభూయిష్టంగా నిర్మాణం చేశారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. జాతీయ రహదారి 163పై అత్యధిక స్థాయిలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సూర్యాపేట జనగామ రోడ్డులోని ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ చేసే క్రమంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున ఫ్లై ఓవర్ కు రెండు వైపులా రోడ్డు వెడల్పు చేసి యూటర్న్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే జనగామ నుండి కరుణాపురం వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం, గ్రామాల వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, నీడిగొండ, చాగల్, చిన్నపెండ్యాల వద్ద లైట్స్ వెలగడం లేదని దీని కారణంగా కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జాతీయ రహదారి 163పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాదల నివారణకు వేంటేనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... జిల్లాలో రెండో పంటకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందించాలని ఒక్క ఒక్క ఎకరం కూడా సాగు నీరు అందక ఎండిపోకూడదని అన్నారు. అందుకు తగ్గట్లుగా నీటి పారుదల, వ్యవసాయ అధికారులు సమన్వయంతో చిట్ట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు వెళ్లే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని రిజర్వాయర్ల నుండి వెళ్లే ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీస్ లలో జంగిల్ క్లియరెన్స్, ఇతర అడ్డంకులు ఏమైనా ఉన్నాయో చెక్ చేసుకోవాలని అలాగే రిజర్వాయర్ల వద్ద గేట్లను సరి చూకోవాలని సూచించారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల చేయాలని అందుకు అనుగుణంగా వాటర్ పంపింగ్ చేసుకొని రిజర్వాయర్ లలో వాటర్ లేవల్స్ ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. రైతులకు యూరియ కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అప్ వినియోగం పై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పంట వేసిన రైతులకే యూరియ ఇచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులు నానో యూరియ వినియోగించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. పంటకు అవసరం అయిన మేరకే యూరియ వినియోగించాలని, ఎక్కువ మోతాదులో యూరియ వాడటం వల్ల వచ్చే ప్రభావలను రైతులకు వివరించాలని తెలిపారు. పూర్తి స్థాయిలో సాగు నీరు, రైతులకు సరిపడా యూరియ అందుబాటులో ఉంచడమే మన లక్ష్యం అని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్, నీటి పారుదల శాఖ సిఈ, ఎస్ఈ, డీఈ లు, వ్యవసాయ శాఖ ఎడిఎలు, ఏవోలు ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

**తెలుగు వెలుగు హైదరాబాద్,డిసెంబర్23 :**
తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు. ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజా ధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. భూగర్భ జలాలు పెరగాలని మేం చెక్ డ్యామ్‌లు కడితే.. వాటిని కూల్చివేసి రైతుల పొలాలను ఎడారిగా మారుస్తున్నారని మండిపడ్డారు. మీ ఇసుక కాంట్రాక్టర్ల లాభాల కోసం తెలంగాణ రైతాంగం బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ, ఉన్న ఆస్తులను కూల్చడంలో మీరు సిద్ధహస్తులని విమర్శించారు. తెలంగాణ ఆస్తులపై బాంబులు వేస్తున్న మాఫియా వెనుక ఉన్న అసలు దొంగలను బయటపెట్టండని డిమాండ్ చేశారు. రాజేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు పీపుల్స్ ఎంక్వైరీ కమిషన్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బాంబుల సెగ మీ కుర్చీ దాకా రావడం ఖాయమని హెచ్చరించారు.

## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో విషాదం

**తెలుగు వెలుగు వికారాబాద్,డిసెంబర్23**
వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోడూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక దుర్మరణం చెందింది. వివరాల్లోకి వెళ్తే.. సర్పంచ్‌ల ప్రమాణస్వీకరం సోమవారం నాడు పూర్తి కావడంతో రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పర్మిషన్ లేకున్నా డీజేతో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఆ ర్యాలీని చూస్తున్న సమయంలోనే ఏడేళ్ల చిన్నారి కుర్వా సౌజన్యపై నుంచి సర్పంచ్ కారు వెళ్లింది. కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలు కావడంతో బాలికను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. బాలిక మృతితో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త నెలకొంది. ర్యాలీలో సర్పంచ్ కారు కింద పడటంతోనే తన కూతురు మరణించిందని బాలిక తండ్రి, గ్రామస్తులు ఆరోపించారు. కానీ బాలిక కారు కింద పడలేదని సర్పంచ్ భర్త పెంటయ్య వాదించారు. దీంతో ఆస్పత్రి ముందు బాధిత కుటుంబసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడకు వచ్చిన పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపించేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 23**
హైదరాబాద్ రాయల్ లయన్స్ క్లబ్, కేఐఎంఎస్ మరియు సన్‌షైన్ హాస్పిటల్స్, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ (హైదరాబాద్ బ్రాంచ్), మరియు సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ఎస్‌కె సమాజ్) సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్, పురానాపూల్, ధూల్‌పేట్, రహీంపురా లోని ఎస్ఎస్‌కె సమాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ శిబిరం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరిగింది. 350 మందికి పైగా రోగులు ఉచిత వైద్య సేవలను పొందారు. డాక్టర్ ధ్రువ, డాక్టర్ ఉదయ్ చవాన్, డాక్టర్ కొండ శ్రీనివాస్ రావు, డాక్టర్ సీతారాం మహాపాత్ర, డాక్టర్ తార, డాక్టర్ ప్రణయ్, మరియు డాక్టర్ సి. సాయి ప్రసన్నతో సహా ప్రముఖ వైద్యుల బృందం, అంకితభావం గల పారామెడికల్ సిబ్బందితో కలిసి సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. ఉచిత వైద్య సేవల్లో సాధారణ ఆరోగ్య పరీక్షలు, కార్డియాలజీ కన్సల్టేషన్లు, కంటి పరీక్షలు, జీఆర్‌బిఎస్ షుగర్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, ఈసిజి, 2డి ఎకో, బిఎమ్‌డి పరీక్షలు, దంత పరీక్షలు, మరియు చర్మ మరియు సౌందర్య పరీక్షలు ఉన్నాయి. వైద్యులు పరీక్ష నివేదికలను సమీక్షించి, వైద్య సలహాలు ఇచ్చి, రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించబడింది, దీనిలో 16 మందికి పైగా స్వఛరేదంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ లోధ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మంగళ్‌హాట్ కార్పొరేటర్ శ్రీమతి శశికళ కృష?, మాజీ కార్పొరేటర్ శ్రీమతి పరమేశ్వరి సింగ్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సుదర్శన్ రెడ్డి, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ మహేష్ కుమార్ గౌడ్, ఎస్ఎస్‌కె సమాజ్ కు చెందిన నాగరి లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే సందరరేగా, ఎస్ఎస్‌కె సమాజ్ భవన్, సిఐబి క్వార్టర్స్, రహీంపురా, పురానాపూల్‌లో ఎస్ఎస్‌కె సమాజ్ మెడికల్ కేర్ సెంటర్ మరియు ఫిజియోథెరపీ సేవా కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎస్ఎస్‌కే సమాజ్ నవయువక్ సంఘ్ కార్యాలయ ప్రారంభోత్సవం కార్యవర్గ సభ్యులు మరియు చురుకైన యువ సభ్యుల సమక్షంలో జరిగింది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్‌లో 25 సంవత్సరాల అంకితభావంతో కూడిన సేవను పూర్తి చేసుకున్న సందరరేగా లయన్ నాగరి లక్ష్మీనారాయణ మరియు లయన్ నాగరి కల్పనలను సన్మానించడానికి ఒక ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఎమ్మెల్యే రాజా సింగ్ లోధ్, లయన్ వైలా శ్రీనివాస్ రావు (జోన్ చైర్‌పర్సన్), లయన్ అకుల రవీందర్ రావు (అధ్యక్షుడు), మరియు లయన్ ప్రమోద్ గోపిశెట్టి (ఉపాధ్యక్షుడు) వారిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్‌కే సమాజ్, లోధా సమాజ్, రాజ్‌పుత్ సమాజ్, మున్నూరుకాపు సమాజ్ సీనియర్ సభ్యులు, వైద్య సంఘ సభ్యులు మరియు స్థానిక సమాజ పెద్దలు, మహిళలు, యువత మరియు పిల్లలతో పాటు హాజరయ్యారు, ఇది బలమైన సమాజ భాగస్వామ్యం, మద్దతును ప్రతిబింబించింది.

# ఆర్జీ.1 ఏరియాలో ఘనంగా సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23:**
సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు 2025 సందర్భముగా మంగళవారం జిఎం కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్.జి.1 ఏరియా జియం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు ముఖ్య అతిదిగా హాజరు అయి సింగరేణి పతాక ఆవిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ గృహాల ఎంపిక మరియు వెల్ బేబి షోలో ఎంపికైన, వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్బంగా వివిధ పాటశాలల విద్యార్థులు మరియు సేవా సభ్యులచే కన్నుల పండుగగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జియం క్వాలిటి ఆర్జీ. రీజియన్ సుజాయి ముజందార్, అధికారుల సంఘం అధ్యక్షుడు బి.మల్లేష్, యస్.ఓ టు జియం చంద్రశేఖర్, ఎసియంవో డాక్టర్ అంబిక, ఎజియం రాంమోహన్ రావు, ఆంజనేయులు, నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ అధికారి, రమేష్, ఎజంట్స్ చిలుక శ్రీనివాస్, యల్ రమేష్, అధికారులు వరప్రసాద్, జితేందర్ సింగ్, కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివైపియం వేణు, సీనియర్ పిఓలు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఫిరోజ్ ఖాన్, అన్ని గనుల మరియు డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు, మేనేజర్లు, సంక్షేమాదికరులు, సేవా సెక్రటరి బీనాసింగ్, సభ్యులు, లేడిస్ క్లబ్ సెక్రెటరీ శిరీష, సేవా సభ్యులు, లేడిస్ క్లబ్ సభ్యులు ఉద్యోగులు పెద్ద ఎత్తున

# ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ క్షేమపన చెప్పండి లేదా మీ ఇంటి ముందు చాకిరేవు పెడుతామని హెచ్చరిక

**– తెలంగాణా రాష్ట్ర రజక సంగం వ్యవస్థాపక అధ్యక్షులు పూసల సంపత్**



**తెలుగు వెలుగు ప్రతినిధి**
ఒక సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి అనుచరులు ఎదో ఒక పార్టీకి చెందిన కౌశిక్ హరి అనే వ్యక్తిపై మాట్లాడుతూ చదువుకున్నోని కంటే సకాలోడు మేలు అంటూ మాట్లాడిన పదాలను మా రజక సంఘం తరపున ఖండిస్తూ వారికి ఇదే మా హెచ్చరిక. మా సాకలి రజక సంఘంలో ఐఏఎస్లు ఐపీఎస్లు ఉన్నత స్థాయి బిడ్డలు ఉన్నారు, అలాగే ఈరోజు ఈ తెలంగాణ కొరకు భూమి కొరకు భుక్తి కొరకు అన్ని రకాలుగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అది గుర్తుపెట్టుకోండి. అని అన్నారు. 24 గంటల లోపల మీరు క్షమాపణ తెలియకుంటే మేము రజక సంఘం ఆధ్వర్యంలో అలాగే ప్రజా సంఘాలను కలుపుకొని మీ ఇంటి ముందు చాకలి చాకిరేవు అలాగే మీ అనుచరుల ముందు కూడా చాకిరేవు నిర్వహిస్తామని గంటపదంగా హెచ్చరిస్తున్నాం. ఇది మీరు గమనించి బేసరతుగా క్షమాపణ చెప్పండి మీరు ఉన్నతమైన పదవులో ఉన్నారు మీ అనుచరులుకు కూడా తెలియజేయండి ఇటువంటి భాష వాడొద్దు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు ప్రజల కొరకు ప్రతి కులం కొరకు పని చేయడం జరుగుతుంది, కులాలను ఎప్పుడు కూడా నోటికి వచ్చినట్టు ఎటు పడితే అటు తిట్టడం కరెక్ట్ కాదు మీరు చాలా సౌమ్యులని మాకు తెలుసు ఇప్పటికైనా బేసిరాద్ క్షమాపమన చెప్పాలి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పూసాల సంపత్ రజక, రాసి నాయకులు రాష్ట్ర నాయకులు రాపాల రాజు రజక, రజక రాపాల శంకర్ రజక, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌ను జిల్లాల్లో మరింత బలోపేతం చేద్దాం

**– జర్నలిస్టుల హక్కుల సాధనకు టీయూడబ్ల్యూజేఎఫ్ ముందుండి పోరాటం**
**– టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్**





**తెలుగు వెలుగు ప్రతినిధి నాగర్ కర్నూల్, డిసెంబర్ 23 :**
నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) ను మరింత బలోపేతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కో-కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టీయూడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలమని, జిల్లాలోని ప్రతి జర్నలిస్టును టీయూడబ్ల్యూజేఎఫ్ గొడుగు కిందకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.
ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా హాక్ కమిటీని డాక్టర్ బండి విజయ్ కుమార్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
నూతనంగా ఎన్నుకున్న జిల్లా హాక్ కమిటీ:
జిల్లా కన్వీనర్: దూమర్ల భాస్కర్
కో-కన్వీనర్లు:
సీనియర్ జర్నలిస్టు పద్మనాభరావు (నాగర్ కర్నూల్)
చారగొండ బాలకృష? (అచ్చంపేట)
రవికాంత్ పులి
జ్వాల (కల్వకుర్తి)
నాగన్న (కొల్లాపూర్)
పాండు
సభ్యులు: పద్మనాభరావు, శ్రీనివాస రెడ్డి, రవి జ్వాల, పాండు తదితరులు
ఈ సందరేగా డాక్టర్ బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసేందుకు త్వరలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి, నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు.
కమిటీ సభ్యులంతా ఐకమత్యంతో పనిచేసి, అతి త్వరలో జిల్లా మహాసభలను నిర్వహించే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు.
జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం
రాబోయే రోజుల్లో జర్నలిస్టుల అక్రిడేషన్లు, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత, హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజేఎఫ్ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు.
ఈ పోరాటంలో జిల్లాలోని జర్నలిస్టులందరూ భేదాభిప్రాయాలను పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నరసింహ, శివ తిరుపతి, వెంకట్,

# సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 23**
మంథని: భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, సామాజికవేత్త, రచయిత, మాహాసాధ్వి "మాతా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర – నేటి సమాజానికి అన్వయింపు" అనే అంశంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థినులకు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. హైదరాబాద్లోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో వ్యాసరచన పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్యనికి ముందే మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగకుండా ఉండాలంటే విద్యతోనే సాధ్యమని మహిళలకు విద్యను ప్రధానం చేసిన మహనీయురాలు మాతా సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అలాంటి మహనీయురాలి స్ఫూర్తిని పునికిపుచ్చుకుని మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర – నేటి సమాజానికి అన్వయింపు అనే అంశాన్ని ఎంచుకుని విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని సీఎస్బీ ఐఏఎస్ అకాడమీ వేదికగా తేది: 28-12-2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు పోటీలను నిర్వహించి, తేది: 03-01-2026 సావిత్రిబాయి పూలే జయంతి రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే ఈ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ. 50వేలు, ద్వితీయ బహుమతి రూ. 25వేలు, తృతీయ బహుమతి రూ. 15 వేలు, ప్రోత్సాహక బహుమతులు ఐదుగురికి రూ. 5 వేల చొప్పున నగదును అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు డా. బాల శ్రీనివాస్ - 9491595813, నందకుమార్ - 9492883648 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**– వేములవాడ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. జ్యోతి**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వేములవాడ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ గురుకులాల ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులను ఈనెల 11 నుంచి ప్రారంభించడం జరిగిందని, జనవరి 21వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ బిసి, జనరల్ గురుకుల పాఠశాలల్లో ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. ఐదవ తరగతికి నూతన విద్యార్థులు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో భర్తీ చేస్తున్నారని,అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి ప్రస్తుతం చదువుతున్న బోనోఫైడ్, ఆధార్ కార్డు, కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అని విద్యార్థులు కావలసిన తరగతిని ఎంపిక చేసి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు రుసుము 100 రూపాయలు చెల్లించాలని తెలిపారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు

**– రైతుల త్యాగాలు మరువలేనివి**
**– మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు రెడ్డి**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 23**
రైతు దేశానికి వెన్నుముక లాంటి వాడని రైతుల త్యాగాలను మరువలేనివని తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో రైతు దినోత్సవం వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతు కృషి వల్లనే మనకు ఆహార భద్రత సాధ్యమవుతుందని ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ యువత వ్యవసాయ రంగంపై ఆసక్తి చూపాలని సూచించారు. విద్యార్థులలో రైతుల పట్ల గౌరవ భావన పెంపొందించడమే రైతు దినోత్సవం నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల త్యాగాలు వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు రైతుల గొప్పతనాన్ని చాటిచెప్పే కవితలు. ప్రసంగాలు. నాటికలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు సమీప వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి. రైతులతో మాట్లాడి వ్యవసాయం చేసే పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాల యాజమాన్యం రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ. అకాడమిక్ డిన్ అశోక్ రెడ్డి ఐకాన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ ప్రైమరీ ఇన్చార్జ్ కళావతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు ఆరోగ్య భీమా కార్డులు

**– అందజేసిన చల్మెడ లక్ష్మీ నరసింహారావు**




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



ఆటో డ్రైవర్లకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య భీమాతోనే ధీమా అని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమండపంలో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట, రుద్రంగి, చందుర్తి, వేములవాడ అర్బన్, రూరల్ మండలాల్లో గల ఆటో డ్రైవర్లకు ఆరోగ్య భీమా కార్డులను మంగళవారం స్వయంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీల అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్ల ఉపాధికి అడ్డుకట్ట వేసి మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేసి వారి జీవనోపాధిని ఆగమ్య గోచరంగా మార్చిందని, ఆటో డ్రైవర్లు తమ ఆటోలకు నెల నెల వాయిదాలు కట్టలేని స్థితిలోకి నెట్టివేయబడ్డారని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గొప్ప ఆలోచనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆరోగ్య భీమా కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ ఆటో యూనియన్ అధ్యక్షులు బోల్లి రామ్మోహన్, జిల్లా అధ్యక్షులు ఆలె శ్రీనివాస్, బిఆర్టియు అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రామతీర్థపు రాజు, నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, మండల అధ్యక్షులు గోస్కుల రవి తదితరులున్నారు.

# డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇంట్లో ఏసీబీ సోదాలు - రూ.100 కోట్లకు పైగా అక్రమ ఆస్తుల అనుమానం




తెలంగాణలోని మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఇటీవల కిషన్ నాయక్‌పై కేసు నమోదు చేసిన ఏసీబీ, ఈ నేపథ్యంలో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టింది.

ప్రాథమిక సమాచారం ప్రకారం, కిషన్ నాయక్‌కు రూ.100 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన నివాసంతో పాటు బంధువులు, స్నేహితులకు చెందిన ఇళ్లలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. మొత్తం 12 ప్రాంతాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

సోదాల సందర్భంగా కీలక పత్రాలు, నగదు, విలువైన వస్తువులపై ఏసీబీ దృష్టి సారించింది. ప్రస్తుతం సోదాలు కొనసాగుతుండటంతో పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఏసీబీ విచారణ పూర్తయ్యాక మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా పండుగ హరీష్ ముదిరాజ్



**తెలుగు వెలుగు -జనగామ:**
తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు చెందిన మేకలగట్టు గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్‌గా ఎన్నికైన పండుగ హరీష్ కు జనగాం జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించడమైనది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాముల నాయక్ పండుగ హరీష్ కి అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ఉప సర్పంచ్ బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ ఈ నియామకం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పండుగ హరీష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం, పారదర్శక పాలన దిశగా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బిసి అజాది ఫెడరేషన్ మండల కమిటీ నియామకం



**తెలుగు వెలుగు హుజురాబాద్, డిసెంబర్ 23**
గ్రామ గ్రామాన సంస్టగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బిసి అజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అన్నారు. మంగళవారం రోజున బిసి అజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా నడిగోటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా మమునూరి ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా కొలిపాక క్రాంతి కుమార్, సహాయ కార్యదర్శిగా పంజాల వెంకటేశ్వర్ గౌడ్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చిలుకమరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కుడికాల భాస్కర్ మాట్లాడుతూ... గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52%నికిపైగ ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటాకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, చిట్టంపల్లి నాగరాజు, కందుకూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రజల విశ్వాసమే నా అసలైన బలం

- 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఒక్క రోజు కూడా విశ్రాంతి తీసుకోలేదు
- డబ్బులు లేని వారినీ గెలిపించే శక్తి హుజురాబాద్ ప్రజలది
- సర్పంచులే దేశంలో అసలైన చెక్ పవర్ - ఎంపీ ఈటల రాజేందర్





**తెలుగు వెలుగు ప్రతినిధి హన్మకొండ, డిసెంబర్ 23,**
హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమం హన్మకొండలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ ఉత్సాహభరితమైన, భావోద్వేగపూరిత ప్రసంగంతో కార్యకర్తలను ఉర్రూతలూగించారు.

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ం హుజురాబాద్ నియోజకవర్గంలో గత 25 ఏళ్లుగా అన్ని స్థాయిల్లో ప్రజల ఆదరణ పొందగలిగామని, అది మాటలతో కాదు, ప్రజల కాళ్లలో ముళ్ళు గుచ్చుకుంటూ సేవ చేయడం వల్లే సాధ్యమైందని అన్నారు.

పార్టీలకన్నా ప్రజలే ముఖ్యము

2021కు ముందు హుజురాబాద్ రాష్ట్రంలోనే పార్టీల మధ్య గొడవలు లేని ఏకైక నియోజకవర్గమని గుర్తు చేశారు.

పార్టీలు వేరైనా "మా నాయకుడు ఈటల రాజేందర్" అని ప్రజలు గర్వంగా చెప్పుకునే వాతావరణం అప్పట్లో ఉండేదని తెలిపారు.

కమలాపూర్ నుంచి హుజురాబాద్ వరకు విశ్వాస చరిత్ర

2004లో కాంగ్రెస్ అలయన్స్ తరపున కమలాపూర్ ఎమ్మెల్యేగా 19,800 ఓట్లతో గెలిచానని,

2008లో రాజీనామా చేసిన 17 మందిలో కేవలం 7 మందే తిరిగి గెలిచారని,

అలాంటి పరిస్థితుల్లోనూ కమలాపూర్‌లో 23 వేల మెజారిటీతో గెలవడం ప్రజల కమిట్మెంట్‌కు నిదర్శనం అని అన్నారు.

2004 కంటే 2008లో మెజారిటీ పెరిగిన ఏకైక నియోజకవర్గం కమలాపూర్ అని గుర్తు చేశారు.

ఈ మట్టితో తల్లి%--%బిడ్డల బంధం

"తల్లికి పిల్లలకు ఎంత బంధముంటుందో, నాకు ఈ మట్టికి అంత బంధం ఉంది" అని ఈటల భావోద్వేగంగా పేర్కొన్నారు.

ప్రేమతో ఉండేవారే ఎప్పటికీ మనతో ఉంటారని, అవకాశవాదులు శాశ్వతం కాదని స్పష్టం చేశారు.

డబ్బుల రాజకీయాలను ఓడించిన ప్రజలు

వార్డు మెంబర్‌గా గెలవడం ఎంపీగా గెలవడం కంటే కష్టమని చెబుతూ,

ఉప్పల్‌లో రాణా ప్రతాప్ ఉదాహరణను ప్రస్తావించారు.

డబ్బులు లేని రాణా ప్రతాప్‌కు ప్రజలు 270 ఓట్లు వేస్తే, ఓటుకు రూ.3000 ఇచ్చిన మాజీ ఎంపీటీసీకి కేవలం 16 ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు.

ఇది హుజురాబాద్ ప్రజల రాజకీయ చైతన్యానికి ప్రత్యక్ష సాక్ష్యం అని వ్యాఖ్యానించారు.

గ్రామాభివృద్ధికి ముందుచూపు

వేములవాడ వాగుపై నాలుగు లైన్ల బ్రిడ్జిని అప్పట్లో రూ.80 కోట్లతో నిర్మించామని,

ఇప్పుడు అదే బ్రిడ్జి నిర్మించాలంటే రూ.300 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు.

అలాగే 24 బ్రిడ్జిలు నిర్మించడం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో ఏ గ్రామం కూడా మునగలేదని స్పష్టం చేశారు.

ఉద్యమం %--% అభివృద్ధి %--% ప్రశ్నించడం : మూడు పాత్రలు

ఉద్యమాల సమయంలో ఉద్యమం చేశామని,

మంత్రులుగా ఉన్నప్పుడు అభివృద్ధి చేశామని,

ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని చెప్పారు.

25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కరోజు కూడా పని చేయకుండా కూర్చోలేదని గర్వంగా పేర్కొన్నారు.

ఓడినవారికీ సూచన

ఓడిపోయిన సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రజల మధ్యే ఉండి సేవ చేస్తే రేపు ఆశీర్వాదం దక్కుతుందని సూచించారు.

పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్, కుటుంబ సమస్యలుప్రతి విషయంలో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

సర్పంచులే అసలైన చెక్ పవర్

దేశంలో అసలైన చెక్ పవర్ సర్పంచికే ఉందని,

15వ ఫైనాన్స్ కమిషన్, ఉపాధి హామీ నిధులు కేంద్రం నుంచి వస్తాయని,

వాటితో గ్రామాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

ప్రజల కోసం ఎవరినైనా కలుస్తా

ప్రజల పనుల కోసం అవసరమైతే ముఖ్యమంత్రినైనా కలుస్తానని,

గ్రామాలకు నిధులు ఆగకుండా చూసే బాధ్యత నాదేనని ఈటల రాజేందర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

చివరగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,

హుజురాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కారం అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త పడాలి

- అనుమనిత గ్రూపులకు ఆకర్శితులు కావద్దు
- పంజాబ్ మాజీ ఐపిఎస్ ఉదంతంతో క్రైమ్ పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్23**
ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త పడాలని, అనుమనిత గ్రూపులకు ఆకర్శితులు కావద్దని, పంజాబ్ మాజీ ఐపిఎస్ ఉదంతంతో క్రైమ్ పోలీసుల హెచ్చరిక చేశారు. సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సప్ గ్రూపుల ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు గణనీయంగా పెరుగుతున్నాయి. క్రిప్టో కరెన్సీ, ఫారెక్స్, స్టాక్ ట్రేడింగ్‌లో అత్యధిక లేదా గ్యారంటీ లాభాల పేరు చెప్పి సైబర్ నేరగాళ్లు అమాయకులకు టోకరా వేస్తున్నారు. బాధితులను ఆకర్షించి, వెబ్‌సైట్లు, ట్రేడింగ్ డాష్‌బోర్డులు, యాప్స్ ద్వారా నకిలీ లాభాలు చూపిస్తూ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ప్రలోభ పెడుతున్నారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్ పౌరులకు సూచించింది. పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి, రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అమర్ సింగ్ చాహల్ ఇలానే వాట్సప్ ఆధారిత పెట్టుబడి మోసానికి గురై సుమారు 8.10 కోట్లు పోగొట్టుకున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. 2 నెలల పాటు మోసగాళ్ల వలకు చిక్కి.. స్నేహితులు, బంధువుల వద్ద సుమారు రూ.7.5 కోట్ల మేర అప్పుగా తీసుకున్నారని తెలిపారు. తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికిలోనై చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సైబర్ పెట్టుబడి మోసాల వల్ల కలిగే భయంకర పరిణామాలను ఈ ఉదంతం తెలియజేస్తోందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు నిర్ధారణ కాని పెట్టుబడి ప్లాట్‌ఫారాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో లాభాలను చూపించే ప్రకటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని హైదరాబాద్ సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులు పౌరులకు సూచించారు.

ఫేస్‌బుక్, టెలిగ్రామ్, వాట్సప్‌లో తెలియని వ్యక్తి నుంచి ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌గా నటిస్తూ సందేశం వస్తుంది. తొలుత నమ్మకం కలిగించి, ఆపై త్వరగా లాభాలు వచ్చే ట్రేడింగ్ అవకాశాలను పరిచయం చేస్తాడు. ఆరంభంలో తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టాలని చెబుతారు. వాట్సప్‌లో నిరంతరం మార్గదర్శనం చేస్తూ నిజమైన ట్రేడింగ్ జరుగుతున్నట్టు భ్రమ కలిగిస్తారు. పెట్టుబడి తర్వాత బాధితుడికి మోసపూరితంగా రూపొందించిన ప్లాట్‌ఫారమ్‌లో నకిలీ లాభాలు చూపిస్తారు. అవి నిజమైన లాభాలేనని బాధితుడు నమ్మేలా చేస్తారు. బాధితుడు డబ్బు విత్‌డ్రా చేయాలనగానే.. ట్యాక్స్, కరెన్సీ కన్వర్షన్, విత్‌డ్రాయల్ ఫీజులు, కంప్లయెన్స్ ఛార్జీల వంటి పేర్లతో చెల్లింపులు అడుగుతారు. ఇలా చెల్లించిన ప్రతిసారీ కొత్త కారణం చెప్పి మరిన్ని డబ్బులు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. బాధితుడు సందేహించగానే లీగల్ యాక్షన్ తీసుకుంటామని, లేదా వాలెట్ ఫ్రీజ్ అవుతుందని భయపెడతారు. బాధితుడు మరింత చెల్లిస్తూనే ఉంటాడే తప్ప.. సొమ్ము విత్‌డ్రా ఎప్పటికీ జరగదు. అప్పటికి గానీ అది సైబర్ మోసమని బాధితులు తెలుసుకోలేకపోతున్నారని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గ్యారంటీగా వస్తాయని చెప్పేవారిని విశ్వసించొద్దు. పెట్టుబడులకు ఎల్లప్పుడూ రిస్క్ ఉంటుందన్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు, యూపీఐ పిన్‌లు వంటివి ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.

# సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రీ -క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో 9వ తరగతికి చెందిన చిరంజీవి అస్మిత ప్రదర్శించిన స్వాగత నృత్యగీతంతో కార్యక్రమం ఆరంభమైనది. తదుపరి రెవరెండ్ ఫాదర్. ఈ జోసఫ్ రెడ్డి యేసు క్రీస్తు బాల్యాన్ని గురించిన జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చేలా క్రిస్మస్ క్రిబ్బు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే దైవ వాక్యములను అందరికి తెలియజేశారు. అనంతరం సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరు ఆయురారోగ్యాలతో మంచిని ప్రేమిస్తే ఆ మంచే మనల్ని కాపాడుతుందన్నారు.

తదుపరి పాఠశాల యాజమాన్యం వారు సామూహికంగా కేక్ కట్చేసి క్రిస్మస్ పండుగకు ఆహ్వానాన్ని పలికారు. అనంతరం విద్యార్థుల చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్ బి. జోసెఫ్ సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ ఈ.పాపులమ్మ సలోమన్ రెడ్డి , సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు అకాడమిక్ డైరెక్టర్ ఈ. అరుణారెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి , సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కి శెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పవన్ ఎవరిని బెదరించలనుకుంటున్నారు? మెడికల్ కాలేజీల దోపిడీ కనిపించడం లేదా

- మండిపడ్డ మాజీమంత్రి పవన్ కళ్యాణ్

**తెలుగు వెలుగు గుంటూరు,డిసెంబర్23**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రవర్తనపై వ్యంగ్యంగా స్పందిస్తూ, ఆయనది ఓపెనింగ్‌లో ఓవర్ యాక్షన్, ఇంటర్వెల్‌లో డల్, చివరిలో కన్ఫ్యూజన్ అంటూ విమర్శించారు. పవన్ కళ్యాణ్‌లో ఎవరినో బెదిరించాలనే భావన కనిపిస్తోందని అంబటి ఆరోపించారు. పవన్‌ను ఎవరైనా విమర్శించారా? లేక వైసీపీపై ఎందుకు దూషణలు చేస్తున్నారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చి వారి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు అంబటి. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించిందని తెలిపారు. మెడికల్ కాలేజీల స్కాంలో బాగస్వామ్యం ఉంటే జైలుకు పంపుతామని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేశారని అంబటి గుర్తు చేశారు. ఈ స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో పదిహేను ఏళ్లు కలిసి ఉంటామని పవన్ కళ్యాణ్ చెప్పడాన్ని అంబటి తప్పుబట్టారు. ప్రపంచంలో ఇంతకాలం ఒప్పందాలు రాసుకునే రాజకీయ పార్టీలు ఉండవని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఆగలేదని, అందులో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వాటాలు వస్తున్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు. పవన్ కళ్యాణ్ ప్రాణత్యాగానికి సిద్ధమని చెప్పడాన్ని ఎద్దేవా చేస్తూ, ఆయన్ను అల్లూరి సీతారామ రాజుతో లేదా నక్సలైట్‌తో పోల్చడం సరైంది కాదన్నారు. చంద్రబాబు, లోకేష్ అవినీతిలో భాగస్వాములు కాదని పవన్ స్పష్టం చేయగలరా? అని ప్రశ్నించారు. అమరావతి భూముల స్కాం సహా పలు స్కాంలపై వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని అంబటి హెచ్చరించారు. లోకేష్ తీసుకొచ్చిన రెడ్ బుక్‌కు పవన్ మద్దతు ఇస్తున్నారని, ఆ రెడ్ బుక్‌కు చివరికి వాళ్లే బలయ్యే ప్రమాదం ఉందని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

## ఘనంగా బాలానగర్ శ్రీ పోచమ్మ అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు..

**- నాభిశిల (బొడ్డురాయి) ఘనంగా బోనాలు....**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో 22న సోమవారం, 23న మంగళవారం రెండు రోజుల పాటు అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బొడ్డురాయి బోనాలు నిర్వహిస్తు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకార, కుంకుమ అర్చన , హారతి , తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం దుర్గా హెూమం, సువాసిని పూజ , లలితా సహస్ర నామ పారాయణ , సామూహిక కుంకుమార్చన జరుగును. మధ్యాహ్నం 12:30 కు అన్న ప్రసాద వితరణగావించారు. అనంతరం బొడ్డురాయి బోనాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ ప్రజలు భక్తులు అందరరు పూజలలో అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి కృప కు పాత్రులు కాగలరని స్థానిక నాయకుడు కంచి మహేందర్ కోరారు.
ఈ కార్యక్రమంలో కంచి స్వామి కంచి పాండు మహేష్, కంచి దినేష్, కంచి ప్రశాంత్, మింటు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా చేపట్టిన డివిజన్ విభజనపై అధికారులతో పునఃసమీక్ష చేయాలి...

**- ఎంపీ ఈటెల రాజేందర్ ను కోరిన జనసేన నేతలు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జీహెచ్ఎంసీ డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా చేపట్టిన డివిజన్ విభజనపై అధికారులతో పునఃసమీక్ష చేయాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని కూకట్పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ఎంపీ ఈటెల రాజేందర్ నివాసంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డివిజన్ల తాజా పునర్విభజన ప్రక్రియలో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అస్తవ్యస్తంగా విభజించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా, భౌగోళిక సౌలభ్యాలను విస్మరించి డివిజన్లను విభజించడం వల్ల పరిపాలనా సమస్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యం, ప్రజల మధ్య ఐక్యతకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి డివిజన్ల పునర్విభజనపై సమగ్రంగా పునఃపరిశీలన జరిపించాలని ఎంపీ ఈటెల రాజేందర్ ని కోరారు.
అదేవిధంగా కేపిహెచ్‌బీ కాలనీని మూడు ముక్కలుగా విభజించడం వల్ల కాలనీ అస్తిత్వానికే ముప్పు ఏర్పడుతోందని, దీనికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులకు ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని కోరారు. ప్రజల ఐక్యత దెబ్బతీయకుండా, ఒకే డివిజన్‌గా కేపిహెచ్‌బీ కాలనీని కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజాస్వామ్యబద్ధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి లో "జన్మభూమి ఎక్స్ప్రెస్" హాల్ట్ కు ఆర్డర్ వచ్చేసిందోచ్

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**




అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గ కేంద్రం "అనపర్తి"లో జన్మభూమి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ ఖరారు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనపర్తి రైల్వే స్టేషన్ నుండి ప్రతిరోజు వేలాదిమంది వ్యాపారులు,ఉద్యోగులు, విద్యార్థులు ఇతరేతర ప్రయాణికులు పయనిస్తుంటారు. అయితే అనపర్తి ప్రాంతంలో ఎంతో ముఖ్యమైన జన్మభూమి ఎక్స్ప్రెస్ రైల్వే హాల్ట్ కు ఎన్నికల హామీ లో ప్రాధాన్యత సంతరించుకుంది.దీంతో అధికారంలోకి వస్తే జన్మభూమి ఎక్స్ప్రెస్ కు అనపర్తి రైల్వే స్టేషన్లో హాల్ట్ తీసుకురావడం జరుగుతుందని ఎన్నికల ముందు నల్లమిల్లి రామకృషా?రెడ్డి, ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి హామీ ఇవ్వడం దానికి తగినట్లుగా ప్రజలు అఖండ మెజార్టీతో నల్లమిల్లి రామకృషా?రెడ్డి ని ఎమ్మెల్యేగా, పురంధేశ్వరిని ఎంపీగా గెలిపించడం జరిగింది.ఎన్నికల్లో ఏదో హామీ ఇచ్చాంలే మనం గెలిచేసాం కదా అని ఊరుకోకుండా ఈ ఎంపీ పురందేశ్వరి సహకారముతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృషా?రెడ్డి ఎన్నో ఏళ్లుగా అనపర్తి, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఎదురుచూస్తున్న జన్మభూమి ఎక్స్ప్రెస్ కు అనపర్తి లో హాల్ట్ తీసుకురావడం జరిగింది. వచ్చే ఏడాది జనవరి 6వ తేదీ నుండి జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ ఆర్డర్ కాపీ కూడా రావడం తో ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎంపీ దగ్గుబాటి ని ప్రజలు ప్రశంసిస్తున్నారు.గతంలో టిడిపి అధికారంలో ఉండగా శేషాద్రి ఎక్స్ప్రెస్, రత్నాచల్ వంటి ఎక్స్ప్రెస్లకు హాల్ట్ తీసుకురావడం మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా జన్మభూమి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ తీసుకురావడం జరిగిందని ప్రజలు గుర్తుకుతెచ్చుకోవడం విశేషం. గతంలో ఎంపీగా పనిచేసిన మార్గాని భరత్ రామ్ అదిగో ఆల్ట్ ఇదిగో హాల్టు అంటూ హడావుడి చేసారే తప్ప ఒక రైలుకు కూడా అనపర్తిలో హాల్ట్ తీసుకురాలేదని ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు అనడం విశేషం.

## జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతి

దర్శన ఏర్పాట్ల కోసం రెండు నెలలుగా పనిచేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం సబ్‌కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్‌పై బీఆర్ నాయుడు స్పందించారు. టోకెన్లు లేకుంటే తిరుమలకు రానివ్వరంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నా. తిరుమలకు వచ్చే వారికి అనుమతి నిరాకరించే హక్కు ఎవరికీ లేదు. టోకెన్లు ఉన్న భక్తులనే దర్శనానికి అనుమతిస్తామని చెప్పాం.
జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం. తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల 8 వరకు వైకుంఠద్వార దర్శనం అని తితిదే ఛైర్మన్ వివరించారు.

## డబ్బా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం





**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు**
ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామం లో నూతనంగా ఎన్నిక అయినా సర్పంచ్ శ్రీమతి శ్రీ పుప్పాల లక్ష్మీ - మహేష్ గారికి, ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్ గారికి 5వ వార్డ్ మెంబెర్ ముద్ద నరేష్, 9వ వార్డ్ మెంబెర్ నేరెళ్ల సత్యం గౌడ్ గారికి 10వ వార్డ్ మెంబెర్ బైండ్ల విశాల్ గారికి డబ్బా ప్రభుత్వం పాఠశాల చైర్మన్ & ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు.

**- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**

ఈ సందర్భంగా జక్కుల మహేందర్ ఫ్రెండ్స్ బృందం కలిసి విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి లింగంపల్లి లక్ష్మీ, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, చిలుముల రాజేష్, ఆడెపు నరేష్, బొల్లు శంకర్, అంగన్వాడీ టీచర్ శ్రీమతి సుందరగిరి గంగామణి గైని జ్యోతి, వేముల మౌనిక డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, కారోబార్ శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు బైన మల్లేష్, గంగుల మనోజ్, జరుపుల ప్రభాకర్, దుద్దుల మహిపాల్, భూక్యా దేవి లాల్,బైన మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి శ్రేణులకు ధన్యవాదాలు: మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు-వెలుగు,తూ.గో. జిల్లా ప్రతినిధి(అనపర్తి):**



మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక అనపర్తి నియోజకవర్గంలోనే కాక ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తెలుగువారి నివసించే ఇతర దేశాల్లో కూడా ఎంతో ఉత్సాహంగా నిర్వహించడం చూస్తే పార్టీకి ఏ విధంగా ఆదరణ ఉందో అర్థమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో వైయస్ జగన్ జన్మదిన వేడుక వైభవంగా నిర్వహించడం జరిగిందని కొన్ని గ్రామాలకు ఆహ్వానించినప్పటికీ సమయం సరిపోక వెళ్లలేకపోయానని ఆ గ్రామాల వైసిపి శ్రేణులు క్షమించాలని కోరుతున్నానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా కోటమే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం పట్ల దేవరై వ్యతిరేకత కూటమి ప్రభుత్వంపై నెలకొందని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు. ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చారు కాబట్టే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నా అన్నారు.

## అభివృద్ధి,సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- అసైన్డ్ భూమి ఎక్కడ కబ్జా చేయలేదు ధైర్యం ఉంటే చర్చించండి: ఎమ్మెల్యే నల్లమిల్లి**



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రూ.7 కోట్లతో కెనాల్ రోడ్డు ఆధునీకరణ, కోటి 70 లక్షలతో రెండు బి రోడ్ల మరమ్మతులు జరుగుతున్నాయని, నిధులు కూడా మంజూరయ్యాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృషా?రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించినట్టుగా తాము ఎక్కడ అసైన్డ్ భూమి కబ్జా చెయ్యలేదని ధైర్యం ఉంటే దీనిపై మాజీ ఎమ్మెల్యే చర్చించాలని డిమాండ్ చేశారు. ఎంపీ పురందేశ్వరి, తాను కేంద్ర నిధులు సైతం తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.తనకు టిక్కెట్టు రాలేదని చెబుతున్న సూర్యనారాయణ రెడ్డి వాస్తవాలు గ్రహించాలని, మొదటి జాబితాలని తన పేరు ప్రకటించారని అనంతర పరిణామాలతో బిజెపికి వేరే అభ్యర్థి పేరు ప్రకటించారని అయినప్పటికీ ఎవరిని నిందించలేదని ప్రజల్లోకి వెళ్ళినప్పుడు మాకు ఉన్న మద్దతు చూసి బిజెపి ఆహ్వానించి టికెట్ ఇచ్చిందని చంద్రబాబు సూచనల మేరకు టికెట్ తీసుకుని పోటీ చేసి గెలవడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు. పదేపదే తప్పులు చెబితే ప్రజలను నమ్ముతారని అనుకోవడం మాజీ ఎమ్మెల్యే చేతకానితనమని ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), మాజీ జెడ్పిటిసి పడాల వెంకట రామారెడ్డి, వెంకన్న బాబు, ఒంటిమి సూర్య ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో దారుణం



**కరుణాకర్ మల్లిగారి,తెలుగు వెలుగు**

హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో దారుణం హైదరాబాద్‌లోని కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి సూర్యను, తన మాట వినడం లేదనే కారణంతో 10వ తరగతి విద్యార్థులతో విచక్షణారహితంగా కొట్టించిన ఘటన వెలుగులోకి వచ్చింది. దుండిగల్ ఇంచార్జ్ ఎంఈవో, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. బాధితుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి

**- పరకాలలో కాంగ్రెస్ నివాళులు**



**పతి, భూపాలపల్లి తెలుగు వెలుగు**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి: పరకాలలో నివాళులు
పరకాల పట్టణ కేంద్రంలో మంగళవారం దివంగత నేత, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని నిర్వహించారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పివి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్దకోడపాక నుండి పరకాల వరకు నూతనరోడ్డు ను నిర్మించాలి



**పతి, భూపాలపల్లి తెలుగు వెలుగు**
శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పెద్దకోడపాక గ్రామం నుండి పరకాల హైవేలోని లలిత రెస్టారెంట్ వరకు నూతన రోడ్డును నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా రోడ్డు గుంతలమయమై వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.

## జాతీయ గణిత దినోత్సవం

**- ఉపాధ్యాయులకు విద్యార్థుల సన్మానం**




**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు**
జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. గణితాన్ని సులభంగా, ఆసక్తికరంగా బోధించి, తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన ప్రధానోపాధ్యాయులు నరసింహా మూర్తి, రాజేశ్వర్, నరేందర్, ఉపాధ్యాయులను విద్యార్థులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గణితం విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, తర్కశక్తి, విశ్లేషణా నైపుణ్యాలను పెంపొందిస్తుందని ప్రధానోపాధ్యాయులు నరసింహా మూర్తి తెలిపారు. విద్యార్థులు గణితంపై భయం లేకుండా ఆసక్తితో అధ్యయనం చేయాలని ఉపాధ్యాయులు సూచించారు.

## కోరుట్ల ఎమ్మెల్యే తో డీఎంహెచ్ఓ మర్యాదపూర్వక భేటీ

**కొండబత్తిని అమర్ నాథ్,తెలుగు వెలుగు**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఎంహెచ్ఓ మర్యాదపూర్వక భేటీ



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను జగిత్యాల జిల్లా నూతన డీఎంహెచ్ఓ ఆకుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ జిల్లా ప్రజల ఆరోగ్య సేవల అభివృద్ధిపై వారితో చర్చించారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరికీ అమూల్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.

# రవిబాబు మరో ఆసక్తికర సినిమా
## నేడు వివరాలు వెల్లడిస్తామని ప్రకటన

క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను



అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమాకాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది.రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది.ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం సినిమాపై మరింత నమ్మకాన్ని పెంచుతోంది. కంటెంట్‌కు పెద్దపీట వేసే ఈ బ్యానర్ల నుంచి ఒక నాణ్యమైన సినిమా రాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు డిఫరెంట్ కాన్సెప్ట్‌, వినూత్న కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా అదే స్థాయిలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది.

# మూడు కేజీల బరువు పెరగడం వల్ల ఓ పెద్ద ప్రాజెక్ట్ కోల్పోయా
## - రాధికా ఆప్టే

'చక్కనమ్మ చిక్కినా అందమే' అంటుంటారు. కథానాయికలు ఎంత నాజూగ్గా ఉంటే అన్ని అవకాశాలు తలుపు తడతాయి. ఈ విషయంలో అశ్రద్ధగా ఉండటంతో ఓ పెద్ద ప్రాజెక్ట్ కోల్పోయానని బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే చెబుతున్నారు. ఆమె కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్'. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె మాట్లాడారు. "నేను ఎప్పుడైనా బరువు పెరిగితే నాకు చాలా బాధగా ఉంటుంది. ఈ హెచ్చుతగ్గుల కారణంగా శారీరకంగా ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి. నేనేమీ అబద్ధం చెప్పడం లేదు. బరువు పెరిగానని అనిపించినప్పుడల్లా త్వరగా తగ్గేయాలన్న ఆలోచన వచ్చేస్తుంది. ఈ విషయంలో ఇటీవల ఓ థెరపిస్ట్‌ను కూడా కలిశా. ఇలా అతిగా ఆలోచించడం కూడా ఓ సమస్య. బరువు పెరగడం వల్ల నాపై ప్రభావం చూపింది. అందుకే థెరపీ తీసుకోవాల్సి వస్తోంది" "కొన్ని రోజుల కిందట ఒక పెద్ద సినిమాలో అవకాశం వచ్చింది. నేను నటిస్తాననే ఉద్దేశంతోనే నా కోసం ఆ పాత్రను తీర్చిదిద్దారు. ఆ సమయంలో నేను లండన్‌లో డ్యాన్స్ నేర్చుకుంటున్నా. కొన్ని రోజులు విహారయాత్రకు వెళ్లి వచ్చాక షూటింగ్‌కు వస్తానని చెప్పా. నేను ఇక్కడకు వచ్చేసరికి కాస్త బరువు పెరిగాను. నా వయసును పరిగణనలోకి తీసుకుంటే మెటబాలిజం సమర్థంగా పనిచేస్తుంది. షూటింగ్‌కు మరో నాలుగైదు నెలలు పడుతుందని అనుకున్నా. నేను విహారయాత్ర నుంచి రాగానే వాళ్లు షూటింగ్ మొదలు పెట్టేశారు. నాతో చర్చించి నా పాత్రకు సంబంధించిన ఫొటో షూట్ చేశారు. తీరా చూస్తే, కాస్త బొద్దుగా కనిపించా. దాంతో ఆ ప్రాజెక్ట్ నుంచి నన్ను తీసేశారు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఇద్దరు కొత్త నటులను వారు పరిచయం చేశారు. వారి జీవితమే మారిపోయింది"

"ఇంతకీ నేను పెరిగిన బరువు ఎంతో తెలుసా? 3-4 కిలోలు మాత్రమే. ఒకవేళ ఆ సినిమా నేను చేసి ఉంటే, నా కెరీర్ మరోలా ఉండేది. ఏది జరిగితే అదే మంచిదనుకుంటాను. నా విలువ ఏంటో నాకు తెలుసు. హీరోయిన్‌ల బరువు గురించి మాట్లాడటం ఇండస్ట్రీలో సర్వసాధారణమే అయినా, దాన్ని జీర్ణించుకోవడం కాస్త కష్టం" అని రాధికా అభిప్రాయపడ్డారు. ఇటీవల ఇంటర్వ్యూలోనూ మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితుల కారణంగానే దక్షిణాది సినిమాలు చేయాల్సి వచ్చిందన్నారు.



# ఎఐతో పెళ్లి వీడియో
## అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు

టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయి పోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.

నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది. గతంలో ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లో తన రెండో కుమార్తెకు పెళ్లి చేసుకోవాలన్న ఆసక్తి లేదని, అది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టంగా చెప్పారు. 'నా పిల్లలు ఏం చేయాలనుకుంటారో అది వారి ఇష్టం. పెళ్లి అనేది వారి ఛాయిస్. నేను ఎప్పుడూ ఒత్తిడి చేయను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో ప్రశంసలు అందుకున్నాయి.మొత్తానికి పెళ్లి కబురు అనుకుని సంబరపడ్డ అభిమానులకు ఇది ఒక స్వీట్ షాక్‌గా మారింది.

# హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై శివాజీ వ్యాఖ్యలు
## దుమారం రేపుతున్న నటుడి కామెంట్స్

హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లలో ఉంటుందని నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నిండుగా దుస్తులు వేసుకుంటేనే గౌరవం ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలపై పలువురు సెలబ్రిటీలు మండిపడుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'దండోరా' ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



ఈ ఈవెంట్‌లో యాంకర్ డ్రెస్ సెన్స్ బాగుందని చెప్పిన శివాజీ హీరోయిన్‌ల దుస్తుల గురించి మాట్లాడారు. నటీమణులు కొంచెం డ్రెస్ సెన్స్ పాటించాలి. ఇలా చెబుతున్నందుకు ఏమనుకోవద్దు. మీ అందం మొత్తం నిండుగా వేసుకొనే దుస్తుల్లోనే ఉంటుంది. ఫ్యాషన్ దుస్తులు వేసుకున్నప్పుడు అందరూ బాగున్నాయనే అంటారు. కానీ, లోపల తిట్టుకుంటారు. స్త్రీ అంటే ప్రకృతి. ఎంత అందంగా ఉంటే అంత గౌరవం పెరుగుతుంది మా అమ్మ.. అంటే నటి సావిత్రి ఇప్పటికీ నిండైన రూపంతో గుండెల్లో కనబడుతూ ఉంటుంది. అప్పట్లో సౌందర్య ఈ జనరేషన్‌లో రష్మిక చక్కగా ఉంటారు. గ్లామర్ ఉండాలి.. కానీ దానికి ఒక హద్దు ఉండాలి. స్వేచ్ఛ అనేది అదృష్టం. దాన్ని కోల్పోవద్దు. ప్రపంచ వేదికలపై కూడా చీర కట్టులో వచ్చినవారికే విశ్వసుందరి కిరీటాలు వచ్చాయని శివాజీ అన్నారు. అయితే ఆయన వ్యాఖ్యలు దుమరాం రేపాయి. డ్రెస్సుల గురించి చులకనగా మాట్లాడారని మండిపడుతున్నారు. ఆయన మాట్లాడుతూ నేటితరం హీరోయిన్ల గ్లామర్ ప్రదర్శనపై ఘాటు విమర్శలు చేశారు. 'స్త్రీ అందం చీరకట్టులో, ఒళ్లు కనిపించకుండా వేసుకునే బట్టల్లోనే ఉంటుంది. అలా కాకుండా అభ్యంతరకరంగా బట్టలు వేసుకుంటే అందులో విలువేముంటుంది? అని శివాజీ అన్నారు.



# బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారం

సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# శివాజీ వ్యాఖ్యల రచ్చ
# దులిపేసిన సింగర్ చిన్మయి

## మా బాడీ..మా ఇష్టం అన్న అనసూయ

**శివాజీ తరఫునే నేను క్షమాపణలు చెబుతున్నా: మనోజ్**

నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి.నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు.



మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన. ఇలాంటి వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశను కలిగించాయని మనోజ్ పేర్కొన్నారు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి చర్చించలేని అంశాలని మహిళల బట్టలపై తీర్పు ఇచ్చే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలను కించపరిచేలా వస్తువులుగా చూస్తూ మాట్లాడిన ఆ సీనియర్ నటుడి తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. పబ్లిక్ ఫిగర్స్‌గా ఉన్నవారు సమాజంపై తమ మాటల ప్రభావం ఉంటుందని గుర్తించి బాధ్యతగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. హిళలకు ఎప్పుడూ గౌరవం, సమానత్వం దక్కాలి. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండటం సరైన పద్ధతి కాదు. మనోజ్ కుమార్ తన పోస్ట్‌ను ముగించాడు.

# సమంతతో వర్క్ చేయడం చాలా ఈజీ
# - బాలీవుడ్ నటుడు

సమంత అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సమంత సరసన బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో ఆమెతో కలిసి వర్క్ చేయడం గురించి మాట్లాడారు. "ఈ చిత్రంలో మా ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది. ఆమె దీనికి నిర్మాత అయినప్పటికీ సెట్‌లో ఎప్పుడూ నటిగానే వ్యవహరిస్తారు. దీని షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇంకా చాలా ఉంది. సమంతతో వర్క్ చేయడం చాలా సులభం. ఈ సినిమా టీమ్‌ను ఎప్పటికీ మర్చిపోలేను" అని గుల్షన్ తెలిపారు. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై 'మా ఇంటి బంగారం' రూపొందుతోంది. 'ఓ బేబీ' విజయం తర్వాత నందిని రెడ్డి- సమంత కలయికలో వస్తున్న చిత్రమిది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో సమంత మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపించనుందని చిత్రవర్గాలు తెలిపాయి.



‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456